చందా తగ్గించాము రు 3/-

Reg. No. M. 3152.

జమీన్ రైతు

"ZAMIN RYOT"

A Telugu Weekly Voice of Ryots & Zamin Ryots

ప్రతిశుక్రవారము ప్రకటింపబడును

సంపుటం 4 | సంచిక 32 | నెల్లూరు 18-10-35 శుక్రవారము. | సం॥ చందా 3-0-0.

సమితి సమావేశములు

ఇటలీకి ఒత్తిడికలుగజేయు ఆంక్షలను త్వరలో అములుసంకుంచుటకు యత్నములు.

ఇటలీ సరకులను బహిష్కరింపవలె ననుట.

ఎనుగారు 31 తేదిన ఆంక్షలు అమలుసంకుంచ వలెననుట.

ఆర్థికోపసంఘము

ఇటలీపట్ల ఆర్థిక విషయములందు ఆంక్షలను అమలుసం దుంచువిషయమై సూచనల నొసగ నియమింపబడిన ఉపసంఘమువారు ఈ క్రింది సూచనలను గావించిరి.

1. ఇటలీ ప్రభుత్వమువారు ఇటలీదేశమునం దును ఇతర దేశములందును ప్రకటించు ఋణపత్ర ములను ఎవ్వరు కొనకూడదు.

2. బ్యాంకీలద్వారాగాని మరి ఏ ఇతరవిధముగ గాని ఇటలీకి ఎట్టి అప్పులను ఇవ్వకూడదు.

3 ఇటలీయందలి స్థానిక సంస్థలుగాని, కం పెనీలుగాని, వ్యక్తులుగాని ప్రకటించు ఋణప త్రముల నెవ్వరు కొనకూడదు.

4. ఇటలీదేశపు కంపెనీలవాటాలను కొన కూడదు.

5. ఇటలీదేశపు కంపెనీలకుగాని వర్తకులకు గాని, బ్యాంకీలద్వారాగాని మరి ఇతర విధములుగ గాని అప్పు ఇచ్చుటకు సౌకర్యములను కలుగ జేయకూడదు.

6. ప్రాత కాంట్రాక్టుల ననుసరించి మాత్ర్కె టులందు విక్రయమునకు తేబడు ఇటలీ ఋణ పత్రములను గాని స్టాకులనుగాని ఎవ్వరు కొన కూడదు.

ఈ సూచనలను ఆమోదించుటకై ఆంక్షల సంఘపు సమావేశము జరిగెను.

ఆంక్షలసంఘపు సమావేశము

ఆంక్షలసంఘ సమావేశము ఆర్థికోపసంఘము వారు గావించినసూచనలను చర్చకు తేబడెను. ఆస్ట్రియా, హంగేరి ప్రతినిధులు మాత్రము భిన్నాభిప్రాయములు తెలిపిరి.

ఉపసంఘపు సూచనలు ఆమోదింపబడుట

కొంత చర్చ జరిగిన పిమ్మట ఆర్థికపు టాంక్షల విషయమై ఉపసంఘమువారు గావించిన సూచనలు ఆమోదింపబడెను.

కార్యసంఘ సమావేశము

ఆంక్షల కార్యసంఘ సమావేశము జరిగినది. ఈ సమావేశమున కొన్ని ఉపసంఘములు నియమింపబడెను.

ఇటలీ సరకులను బహిష్కరించుట ఇంగ్లీకి ముఖ్యముగు పదార్థములను పంపకుండుటను గురించి విచారణ సలిపి సూచనలు గావింప ఇంగ్లండు, ఫ్రాన్సు, పోలండు, స్పెయిను, రష్యా, కెనడ, స్విజర్లండు, హాలండు, బెల్జియం స్వీడను ప్రతినిధులతో ఒక ఉపసంఘము నియమింపబడెను.

ఆంక్షలు అమలునం దుంచుటచే కొన్ని దేశముల వర్తకమునకు కలుగు నష్టమును నివారించుటకు వివిధరాజ్యములు పరస్పరము తోడ్పడుటకు తగు సూచనలను గావింప ఇంగ్లండు, ఫ్రాన్సు, పోలండు, రష్యా, స్పెయిను గ్రీసు, రుమేనియా, యుగో స్లేవియా, మెక్సికో దక్షిణాఫ్రికా ప్రతినిధులతో ఒక ఉపసంఘము నియమింపబడినది.

ఆంక్షలను అమలునం దుంచుటకు తగు కార్యక్రమమును నిర్ణయింప మరియొక ఉపసంఘము నియమింపబడెను.

అక్టోబరు 31 వ తేదినాటికి ఆంక్షలను అమలునం దుంచవలయును.

బ్రిటను ప్రతినిధి ఏడనుగారివిషయమై మాట్లా డుచు అక్టోబరు 31వ తేదీలోపుగ వివిధరాజ్యముల ప్రభుత్వములు పార్లమెంటు సభలను సమావేశ పరచి, ఆంక్షలను అమలునం దుంచువిషయమై పార్లమెంటుల అనుమతిని పొందవలయుననియు, అక్టోబరు 31 వ తేదినాటికి ఆంక్షలను అమలునం దుంచ సిద్ధముగ నుండవలయుననియు సూచించిరి

ఆర్థికపు టాంక్షలు నిరుపయోగములు

ఇంక ఇటలీ ఎగుమతులు దిగుమతులు నిరో ధింపబడినను 10 నెలల పర్యంతము ఇటలీకి ఎట్టి ఇబ్బంది కలుగని విధమున ఇప్పటికే అన్ని ఏర్పా టులు గావింపబడినవి.

యుద్ధ జ్వాలలు

ఇటలీ సైన్యాధిపతి అడ్డోవా ప్రవేశించుట.

విషవాయువులతో కూడిన బాంబులవర్షము.

13 తేది.

ఒగడను రంగమున గ్రామస్థులపై ఇటలీ సైనికులు బాంబులువేసిరి. స్త్రీలు, బిడ్డలు, అధికముగ మరణించిరి.

ఒగడను ప్రాంత్యమును సంరక్షించుటకై వేలకొలది ఎతియోపియా సైనికులు పంపబడిరి. హరారునగరమున వాయువిమానములను నిరో ధించుటకై ఉపయోగింపబడు తుపాకులు వుంచ బడినవి.

డానకిలు రంగమున ఇటలీసైనికులు గ్రామ స్థులపై బాంబులను వేసిరి.

జర్మనీ సమితి అప్పును చెల్లించుట.

జర్మనీదేశము సమితికి 8 లక్షల పౌనులు అప్పుపడియుండెను. 1933 వ సం॥ అక్టోబరు నెలలో జర్మనిదేశము సమితి సభ్యత్వమును వదలుకొనెను. కాని సమితి నిబంధనల ననుసరించి 2 సం॥ల నోటీసునిచ్చి సమితికి యివ్వవలసిన అప్పులను పూర్తిగ చెల్లించినగాని ఏదేశమైనను సమితి సభ్యత్వమును వదలుకొన వీలులేదు. జర్మ నీదేశము సమితికి 8 లక్షల పౌనుల అప్పు చెల్లిం చినది. అందుచే రెండు సంవత్సరముల నోటీసు ముగియగనే అనగా అక్టోబరు 20 తేది జాతిసమితి సంబంధమును పూర్తిగ వదలుకొనవచ్చును.

కెనవాలోని దాక్షిణ్యము విధమున ఇటలీకి ప్రతికూలమగు ఆంక్షలు ఒకదానికెంబడి మరొ కటి ఆమోదింప బడుచున్నవి ఇటలీ ఎగుమతు లను నిరోధించు విషయమున నియమింపబడిన ఉప సంఘమువారు యుద్ధమునకు అవసరమగు పదార్థ ముల జాబితాలను రెంటిని తయారుచేసిరి. సమితి సభ్యులుగనున్న దేశములు ఇనుము, కాంతము, పలుకురాయి మున్నగు సరకులను ఇటలీకి అధిక ముగ పంపుచున్నది. ఈసరకుల సప్లయిని నిషే ధించుటకై ఆలోచనలు జరుగుచున్నవి. ఫ్రాన్సు ప్రధానమంత్రి లావలుగారు ఇటలీ రాజుగారితో కలసి మాట్లాడి రాజీకొరకు ప్ర యత్నించుచున్నారని తెలియుచున్నది.

ఇటలీ ఎగుమతులు దిగుమతుల విషయమై లెక్కలు తయారు చేయుచున్నది.

ఇటలీసేనల ప్రధానియగు జెనరలు బోనోగా య అడ్డోవనగరము ప్రవేశించిరి.

14 తేది.

కెయ్యిమంది అబిసీనియనులు చక్రవర్తిపక్ష మునుండి పీడిపోయి ఇటలీసేనలయందు చేరుట కు ఇటలీసైన్యాధిపతి అనుమతి కోరిరని తెలియు చున్నది.

మాకాలి నగరమును స్వాధీనపరచుకొనుటకు ఇటలీసైనికులు అన్నిసన్నాహములు గావించు చున్నారు.

అడిస్ అబాబలోనున్న బ్రిటిషు పురుషులు, స్త్రీలు, బాలురు ఎట్టికాలహరణము జరుపక నగరమును వదలిపోవలయునని బ్రిటిషురాయబారి ఉత్తర్వులు ప్రకటించిరి.

అడిస్ అబాబ, డెరేడానగరములందు విదేశీ యులు అధికముగనున్నారనియు, ఈనగరములపై బాంబులువేసిన విదేశీయులకు అపాయము కలు గుననియు, ఈవిషయమును ఇటలీప్రభుత్వము వారు గమనించి తూర్పుఆఫ్రికా ఇటలీసైనిక ోద్యోగులకు తగువిధమున ఉత్తరువులను పంపగల యుననియు, బ్రిటను, యునైటెడ్ స్టేట్సు, బెల్జి యం, ఫ్రాన్సు, జర్మనీ, ఈజిప్టు, గ్రీసు దేశము లప్రతినిధులు ఇటలీ ప్రభుత్వమువారికి సందేశమంపిరి

మాకాలిప్రాంత్యము.

15 తేది,

అడ్డోవకు దక్షిణమునవున్న మాకాలి నగర మును స్వాధీనపరచుకొనుటకు ఇటలీసైనికులు, ఆనగరమును సంరక్షించుకొనుటకై అబిసీనియా సైనికులు సన్నాహములు గావించుకొనుచున్నా రు. ఇటలీసైనికాధికారులు టాంకులను, మర తుపాకులుంచబడిన మోటారుబండ్లను ఈప్రాం తర్గమునకు అధికముగ చేర్చుచున్నారు. అబిసీ నియా సైన్యాధిపతియగు రాస్ కెయ్యూనుగా రికి తోడ్పడుటకై 20 వేల అబిసీనియాసైనిక ులు వేగాగో ప్రాంత్యమునుండి పంపబడిరి. అబిసీనియా సైనికులు ఇటలీసేనల నిష్పూచే ఎది రించినయెడల, మాకాలి సమీపమందున్న కొండ ప్రదేశమునకు ఎదిరించ వలయునని ముద్దేశించు చున్నట్లు తెలియుచున్నది.

(దీని కొనవ రిపోర్టు 3-వ కాలంలో చూడుము.)

శ్రీలక్ష్మీ సుగంధ వక్కపొడి.

చాలా శ్రేష్టమయినది. యిది మంచివక్కలతోను పన్నీరు పరిమళ సుగంధ ద్రవ్యములతోను శాస్త్రముగా తయారు చేయించుచున్నాము. సోదరులారా యెల్లప్పుడు వాడి తృప్తి చెందుడు. యిదిన్నిగాక, పదరు మార్కుగల సువాసన పొగాకున్ను చాలా శ్రేష్టమైనది. యెల్లప్పుడును సదావాడి తృప్తి చెందుచుండని గుణము తెలుసుకొన వలసిన తరచుగా దినదినము వాడిన మీకే తెలియగలదు.

శ్రీ లక్ష్మి సుగంధ వక్కపొడి స్టోర్సు,
ప్రొప్రయిటర్సు, A. H. P. R.
వుస్మాన్ సాహెబుపేట, నెల్లూరు.

స్టౌ బీడి



ఒకసారి పీల్చి పొగాకుయందలి సువాసన గమనింపుడు.

రతిమాత్రలు



స్త్రీ పురుషులకు ఆనందములో తనివితీర్చుటకివియే?

ఇందు రస విషాదులు చేర్చక కస్తూరి, బంగారు, హిమాలయపర్వత వనమూలికలతో గొప్ప యోగీశ్వరువద్ద గ్రహించి ముసలితనము లోకములో లేకుండజేయుటకు వీర్యపటుత్వము లేనివారికి లేపనశక్తి కలిగించుటకు సంతానప్రాప్తిలేని స్త్రీలకు పుత్రభిక్ష పెట్టుటకు ప్రయత్నించి ఈమహాయోగరాజము వెల్లడిచేయుట కవకాశము కలిగించితిమి. సందేహించక వాడితీరుడు, లేదా విచారించిన లాభమున్నదా? గుణములేనిచో డబ్బు వాపసు చేతుము. అరగంటలో వీర్యమును రాయివలెజేసి రమించుటకు ఉల్లాసము కలుగజేయుటలో గర్వనకైపనికిరావు. చూచెదరేల కార్డువ్రాయుము.

డాక్టరు ఎ. సాంబమూర్తి. చికాకోలు.

60 మాత్రలు 5-0-0
కాంపిల్కు 80 మాత్రలు రు. 8-0-0

అత్యాశ్చర్యకుష్టురోగ నిర్మూలిని. (రిజిష్టర్డు)

గుణము లేదని ఋజువు చేయువారికి రు 1000లు బహుమానము. 20వ శతాబ్దము యొక్క క్రొత్తవింత. 18 రకముల కుష్టులు, బొల్లి సర్వ చర్మవ్యాధులు, యేస్థితిలో ఎంత కాలమునుండి బాధించుచున్నను గ్యారంటుగా బాగుచేయుదుము. వేలకొలది రోగులు బాగుపడిరి. డాక్టర్లు కుష్టులపాలిటి కల్పతరువని సర్టిఫై చేయుచున్నారు.

డాక్టరు వి.యస్. శేషన్ యమ్.బి.హెచ్.,యమ్.డి. చర్మరోగ చికిత్సా నిపుణులు, సేలం, యీ క్రిందివిధముగా వ్రాయుచున్నారు.

"లక్ష్మి అండు కంపెనీవారి ఆశ్చర్యకుష్టురోగ నిర్మూలిని అను ఔషధము నా కుష్టురోగులకు వాడితిని. 30 దినములలో అద్భుతమగు గుణమిచ్చినది. ఆ మందువలన కుష్టురోగము పోయినవిమ్మట రోగి రక్తము పరీక్షచేయగా కుష్టు క్రియలేమియు లేవు లక్ష్మిఅండు కంపెనీవారి మందు యిప్పటికాలపు మందులన్నిటిలోకి మిన్నయని సర్టిఫై చున్నాను."

పూర్తి వివరములకును, మా కేటలాగునకును యీ దిగువ అడ్రసుకు వ్రాయుడు.

లక్ష్మీ అండు కంపెనీ, (రిజిష్టర్డు)
కుష్టుఅండ్ సుఖరోగచికిత్సానిపుణులు.
వాల్తేరు. ఆర్. యస్. పోష్టు.

రాజేంద్ర ప్రసాదుగారి మద్రాసు ఆగమనము

అఖండమగు స్వాగతము—ఉత్సవము.

అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులగు బాబు రాజేంద్ర ప్రసాదుగారు 14 తేదీ యెక్స్ప్రెస్సులో మద్రాసు చేరిరి.

మార్గమధ్యమున ప్రతిస్టేషనులోను పౌరులతి పుత్సాహముతో సన్మానపత్రములర్పించి, వారిదర్శనముపట్ల తమ అపూర్వసంతోషమును వెలిబుచ్చిరి బెజవాడ, బాపట్ల, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, సూళూరుపేట, స్టేషనులలో స్వాగతమొసంగబడెను.

నెల్లూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుని విన్నపము

బాబు రాజేంద్రప్రసాదుగారికి నెల్లూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడగు వెన్నెలకంటి రాఘవయ్యగారు నెల్లూరు రైలుస్టేషనువద్ద సన్మానమొసంగుచు విన్నపమొకటి గావించిరి.

నెల్లూరుజిల్లాయందు విశేషభాగము జమీందారుల యధీనమందున్నదనియు, జమీనురైతులు బాధలువర్ణనాతీతమనియు, యిటీవల గొప్పఆందోళనజరిగి, అనేకక్రిమినల్ కేసులవలన బాధపడిరనియు, కాంగ్రెసువారు జమీనురయితుల సమస్యను ఆలోచించవలయుననియు, మద్రాసులో జరుగబోవు సభలయందు చర్చకై జమీన్ రైతులగురించి జిల్లాకమిటీవారి తీర్మానమును పంపివున్నామనియు, జమీన్దారయితులుగాక మరొకజాతివారుకూడ బానిసత్వమున నున్నారనియు, ఆంధ్రరాష్ట్రము సంచారమపుడు నెల్లూరులో దిగవలయుననియు మనవిచేసి, స్టేషనుకు వచ్చినపురజనులకు సందేశమొసంగకోరిరి.

రాజేంద్రప్రసాదుగారు తానేమియు సందేశమొసగనవసరము లేదనియు, కాంగ్రెసు సందేశమంతయు కాంగ్రెసు కార్యక్రమమందే కలదనియు చెప్పిరి.

మద్రాసులో స్వాగతము.

కాంగ్రెసు అధ్యక్షునకు జరిగినటువంటి సన్మానం యే గవర్నరులకుగాని, రాజప్రతినిధులకుగాని, మహారాజులకుగాని గావింపబడియుండలేదని తెలియుచున్నది. ప్రజలందరు స్టేషనువైపే నడవమొదలిడిరి.

సెంట్రలుస్టేషను ముఖద్వారమువద్ద ఖద్దరువస్త్రములతో రమణీయంగా స్వాగతపు ఆర్చి నిర్మింపబడెను. ప్లాటుఫారంలోనికి కాంగ్రెసు నాయకులను, కొందరు వలంటీరులను ముఖ్యపౌరులను మాత్రమే రానిచ్చిరి. 4 గంటలకు స్టేషనంతయు అపూర్వదృశ్యము గొల్పుచుండెను. గొప్పవేదిక యేర్పాటుచేయబడి అందుపైని ఖద్దరుతో ఆసనములు అమర్చబడెను. ఆవేదికపైనకే సన్మానపత్రము సమర్పింపబడెను. సన్మానమందు నేక పురప్రముఖులు పాల్గొనిరి.

రేసిను బ్రిడ్జినుండి సెంట్రలుస్టేషనువరకు ప్రత్యేకపురైలును రైల్వేఅధికారులు ఏర్పాటుచేసిరి. సరోజనీదేవి, భూలాభాయిదేశాయి, ఆచార్య కృపాలినీ, జమ్నాలాలుబజాజు, జయరాందాసు దౌలతురాం, మైత్రాగార్లు కాంగ్రెసు అధ్యక్షునితోగూడ వచ్చిరి. శ్రీయుత టంగుటూరు ప్రకాశంగారును, సత్యమూర్తి గారును నాయకులను వేదికవద్దకు స్వాగతమిచ్చి కొనివచ్చిరి. శ్రీయుత కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు చెన్నపురిపౌరుల సన్మానసంఘము పక్షమున నాయకులను పుష్పమాలంకృతులు గావించిరి. ఇతర లనేకులు ఖద్దరుమాలలను నాయకులకు అర్పించిరి

మదరాసు పౌరులసన్మానసంఘము పక్షమున స్వాగతపత్రము సమర్పింపబడెను.

స్వాగతపత్రము.

"అఖిలభారత కాంగ్రెసుసభయొక్క మహోత్సవము జరుగనున్న శుభసమయమునకు ముందీ మహానగరమున సమావేశమగుచున్న అఖిలభారత కాంగ్రెసుసంఘ సమావేశ సందర్భమున తామిచటికరుదెంచుపట్ల మదరాసు పౌరులమగు మేముతమకు వినయపూర్వకముగ, మహాభాగ్యకమగు స్వాగతమును సమర్పించుచున్నాము.

భారత స్వాతంత్ర్య సంసిద్ధికై తా మొనరించిన చిరస్మరణీయములైన సేవా త్యాగములు స్వతంత్ర భారతావనియొక్క పుత్రీ, పుత్రులకు ఉత్సాహ దర్పములును, మహోన్నత లక్ష్యములై యలరారగలవు. సోదర దేశీయులకు తా మొనరించిన సేవలనేకము; అనల్పములు. బీహారు దేశమందలి ప్రజలు ఘోర విపత్సముద్రమునందు మునింగియుండినపుడు బాధితులగువారికి తాము చేసిన దివ్యసేవలు, తరతరముల వారిచే శశి, దివాకరు లిల వెలయునంతవరకు సంస్మరింపబడగలవు. భారత జాతీయ సంస్థయగు కాంగ్రెసు చరిత్రయందీ క్లిష్ట సమయమున, తామాసంస్థ కధ్యక్షపీఠ మధిష్టించి, పూర్ణ స్వరాజ్యప్రాప్తికై భారత జాతిని ముందునడపుట కాయత్తులై, యుండుట మాభాగ్య విశేషము. సర్వదయామయుండగు భగవానుని యిందులకై మిగుల కొనియాడుచున్నాము.

అనేకములైన సందిగ్ధావస్థలలో, ఎన్నియో అంతరాయములను, ఆపత్తులను దాటించి, కాంగ్రెసు మహాసభను అతి నిపుణతతోడను, అసమాన ధైర్యస్థయిర్యములతో నిర్వహించుచున్నందులకు భారత జాతియంతయు తమ్మేకగ్రీవముగా సంస్తుతించుచున్నది. కాంగ్రెసుసంస్థ కధ్యక్షులై ప్రఖ్యాతిపడసిన మహామహులతో బాటు తమ నామము స్థిరముగా నిలువగలదు.

మాతృదేశారాధన మొనరించుటకై చిరాయురారోగ్య సంపదలు తమ కమరు గాత యని కాంక్షించు.

భవదీయులు అధ్యక్షులు, సభ్యులు,

బ్రహ్మాండమగు ఉత్సవము.

సన్మానపత్రము సమర్పింపబడిన తరువాత జాతీయపతాకములచే అలంకరింపబడిన మోటారుకారులో రాజేంద్రబాబుగారు ఉన్నతాసనమలంకరించిరి. ప్రకాశం, సత్యమూర్తిగార్లు ఆబండిలోనే కూర్చొనిరి. అశ్వముల నారోహించిన వాలంటీరులు బారులుదీర్చి ముందునడిచిరి. వాని వెనుక పదాతులను బోలిన ఖద్దరుధారులగు స్వచ్ఛంద సైనికులు బాండుమేళముతో బయలుదేరిరి. సెంట్రలు స్టేషన్ కు ఈవల నావల రెండు ఫర్లాంగులదూరము ఇసుకవేసిన రాలకుండునట్లు ప్రజలు మూగియుండిరి. 10 నిమిషములవరకు ట్రాంబండ్లు, ఇతరబండ్ల రాకపోకలు నిలిపివేయబడెను. ఏనుగులను వుత్సవమం దుపయోగించుటకు పోలీసువారు అనుమతి యివ్వకపోయిరి. ఉత్సవముతో వేలకొలది ప్రజలు వెంట నడువ ముందు, ఉత్సవము [illegible] భవనముగుండ చింతాద్రిపేట వైద్యనాథుని, అటునుండి కాంగ్రెసు భవనముచేరెను.

వైద్యశాల లేక కలిగిన ఘోర మరణము.

దర్శి డివిజను మారెళ్ల గ్రామ వాస్తవ్యుడగు గుడ్లూరు వెంకటసుబ్బయ్య అనువొక బలిజకుల స్థుని భార్య సుబ్బమ్మ అనునామెకు తే 22-9-36 దిన ప్రసవవేదన కనిపించినంతలో యూరిలోని మంత్రసాని సహాయమును కోర, ఆమె వెళ్లి సహాయపడినది గాని ప్రథమమున శిరస్సు పోవలసినటుల బదులు చేతులు బయటికి వచ్చుటచే పిండము పసవ్య రూపముగా వచ్చుచున్నదనియు, యిట్టి స్థితి యందు సుఖప్రసవమగుట నమ్మకము లేనట్లుండ దనకట్టి వాటు మంత్రసానులవల్ల జరుగు సహాయము ప్రాణాపాయమును తెచ్చునేగాని మరేమి ప్రయోజన ముండదనియు తక్షణము వైద్యశాలకు గొనిపోవుట తప్ప వేరొండు మార్గము లేదనియు చెప్పెను.

దీనురాలగు నీ గర్భవతికి తటస్థించిన ఉపద్రవమును వినిన పుణ్యాత్ములగు పౌరులు మిన్న కుండజాలక చందా మూలమున కొంత ద్రవ్యమును ప్రోగుచేసి అద్దంకి వైద్యాలయమున కంపుటకై యొక డోలీయందా మెను జేర్చి జడివానలో బయలుదేరి షాలుగైదు మైళ్లు వెళ్లిరి. అంత నొక మార్గస్థునిచే అద్దంకి డాక్టరుగారు కలరా వ్యాధిచే పీడింపబడుచున్నారనియు, వారచ్చటి కేగుట నిష్ప్రయోజనమనియు వినవారై. అంతట పల్లెటూరి వారగు బోయీలు భీతికరమగు కలరా విషయము వినిన బడినంతనే 'అబ్బ' చావుకంటె చిన్నబ్బ చావు మేలన్నట్లు' తమ స్వప్రాణ రక్షణమే ముఖ్యమని డోలీని వెనుకకు త్రిప్పి ఆమెను వారింటకిఁంచి ఇక సీకు భగవంతుడే దిక్కనిరి. అనంతర మామెకు యేవైద్య సహాయము లేక ఆ రాత్రియంతయు పలువిధములైన బాధలు చెంది తే 23 ది. ఉదయము మూడు గంటలకు సరికి అకాలమృత్యు వాతబడెనని చెప్పుటకు చింతించుచున్నాము.

ముఖ్యముగా వైద్యశాల గ్రామములోగాని సమీపములోగాని లేని లోపమువల్లనే జరిగిన యీమె మరణమునకై కంట నీరిడని వారీ పురమున లేరు. నొక్కి చెప్పగలను. ప్రసవ సంబంధమగు మరణములు యీ పరిసర గ్రామములలో ప్రతిపాలనకొక నూరుకంటె తక్కువ యుండవని ఆయా గ్రామ మరణ రిజష్టర్లు చూచినచో తెలియనగును. ఇట్టి అకాల మరణముల బారినుండి తప్పించి కాపాడుటకై ప్రభుత్వము వారుగాని, జిల్లా బోర్డు వారుగాని యిచ్చట నొక వైద్యశాల స్థాపించ వలసినదిగా యిప్పటికి చాల కాలము నుండి మొఱపెట్టుకొనుచున్నను యీ ప్రజలవంక వారి దృష్టిని మరల్పకుండుటచే, విసిగి వైద్యశాల నిర్మాణమునకై పాలున కొక నూరు రూపాయలు విరాళముగానైన నిచ్చెదమని విన్నవించుకొన్నను మా విన్నప మరణ్య రోదనమైనది. ఇందుచే యీ ప్రాంతజనులకు వైద్యశాలా చికిత్సలు లేకయే రోగ నిర్మూలము కాగలదని బోర్డువారి యుద్దేశ్యమే అయివుండనిచో యిరవై మైళ్లలోపల వైద్యాలయములు లేక మేమిట్టి యవస్థలు పడుచుండ, వారి కిష్టమైనచో స్థాపించ దలంచిన హాస్పిటల్స్ త్రము ప్రతి నాలుగైదు మైళ్లకొకదాని చేర్పరచుచున్నారను విషయమును చూచి మా దురదృష్టమునకు భగవంతు రోగ విముక్తిని కెంది ప్రాణము లెట్లు కాపాడు కొందుమా యని విలపించు చున్నారు.

—ఒక పురవాసి.

సమకాలికాభిప్రాయములు

గాలిదుమారము

ఎన్నికలు ఆఖేసరికి యెన్నో గల్లంతులు. వాటిలో ఒక్కటి యీగుంటూరు గల్లంతు అని అంతా గ్రహించారు.

జస్టిస్ పార్టీవారి గుంటూరు సమావేశము జస్టిస్ పార్టీ జమీందారులపార్టీ అని స్పష్టీకరించింది. జమీందారులంతా హాజరయారు. కలిసిలో కేలకొలది గ్రుమ్మరించడానికి ముందునకు ఉరికారు. లక్షకెక్కువ రూపాయల విరాళములుపడినవి. ఈధనము అంతా పార్టీప్రచారానికి వినియోగింప బడుతుంది.

స్వలాభము లేనిదే జమీందారులు యింతధనము ఖర్చుచేయడానికి వస్తారా అనేవిషయాన్ని గురించి యోచనచేయాలి.

* * *

ఈ గుంటూరు సభతో మరియొక విషయము కూడా తేలిపోయినది. ఇంతవరకును ప్రజామిత్ర పక్షము, జస్టిసు డెమోక్రటిక్ పక్షము జస్టిసు పక్షముతో కలిసియుండదను అనుకొనే భావము తప్పు అన్ని ప్రజామిత్రలపార్టీ అనేది జస్టిసు పార్టి పర్యాయ పదాలలో నొకటి అని స్పష్టమయిపోయినది. కుప్పుస్వామి చౌదరిగారికి జస్టిసుపార్టీకియేమి సంబంధమా అన్నది గుంటూరువారికి ఒక మహాసమస్యగా యిన్నినాళ్ళును ఉంటూవచ్చింది; యిప్పుడు కుప్పుస్వామిచౌదరి గారు జస్టిసుపార్టీవారే అని రూఢిఅయిపోయినది.

* * *

గుంటూరు కార్యక్రమమునుబట్టి యీ సమావేశము జిల్లాబోర్డుల యెన్నికల సందర్భములో యేర్పాటయినదనినట్లు కనబడుతున్నది. ఆంధ్రదేశాన్ని ప్రచారానికిగాను పార్టీనాయకులు పంచుకొని బయలుదేరుటకు సన్నాహములు చేసికొనడమే పై అభిప్రాయానికి బలము.

* * *

బలముఅంతా గ్రామములలోనే వున్నదని యీనాటికి యీపార్టీ నాయకులు తెలిసికొన్నారు. గ్రామాల మీద విరుచుకపడాలి అన్నట్లుగా కొందరు ఉపన్యసించారు. త్వరలోనే జస్టిసు పార్టీవారు గ్రామాలకు రావడమేమో వాస్తవము. వీరు గ్రామస్థులకు తమకు అధికారమున్నదని చెపుతూ మీకిది చేస్తాము అది చేస్తాము అని ఆసలు చూపి వోట్లప్రచారము చేస్తారు. కాని యేనాటి కయినను, యెంత దిగజారినను యితరపార్టీ లన్నింటికన్న కాంగ్రెసు పార్టీయే మేలని, ముందునకు అడుగు వేయగలదని గ్రామస్థులు యెరుగుదురు. అటువంటి సమయమున గ్రామవాసులను మోసగించుటకు జస్టిసుపార్టీవారు పూనుకొన్నచో అప్రయత్నములన్నీ వృథా అవుతవి.

ఏమయినను పోగుచేయ గలిగిన విరాళములలో కొన్నినాళ్లు తుపానుగాలిలాగు పార్టీగోల గ్రామాలలో కొట్టడము మాత్రము నిజము. అందుకు గ్రామములు సిద్ధముగా వుండాలి.

—ప్ర . బంధు.

గుంటూరుజిల్లా గ్రామోద్యోగులల మహాసభ.

ఎ. నీ. : గుంటూరుజిల్లా మహాసభ తే19 ది. రేపల్లెలో డి॥ బ॥ ఆమంచర్ల సుబ్బ కృష్ణారావుగారి అధ్యక్షతను జరుగును.

సౌతు ఆఫ్రికాలో కుక్కలు దొంగలను పట్టుట.

సౌతు ఆఫ్రికాయందలి వజ్ర ప్రగనులను కుక్కలు కాపలా కాయుచుండును. అచ్చటికి పోయిన ప్రేక్షకుల వినోదార్థము కొలకు యీ కుక్కల ప్రదర్శనములు గావించబడుచుండును. ఒక నల్లవాడు దొంగలదుస్తులు ధరించి దారిదోపిడి వాని విధముగ నడ్డియుండు దాగుకొని యుండును. కుక్కలు వానిని చుట్టుకొని వాని చొక్కా చేతులను పట్టుకొనును. మిగిలిన కుక్కలు దొంగదొరికెను అని బహిర్గతము చేయుటకొరకు అరచును.

ప్రపంచ మంతటికిని ఎక్కువగ దక్షిణాఫ్రికాయందు పోలీసు కుక్కలు ఎక్కువగ వుపయోగింపబడుచున్నవి. గత 25 సం॥లుగా యీ దొంగలను పట్టించుచును, హానీ నేరములలోకూడ నేరస్తులను పట్టించుచు ప్రఖ్యాతిజెందియున్నవి. అవిచేసిన పనులు ఆశ్చర్యకరము గొల్పును.

ఈ కుక్కలకు తర్ఫీదుచేయుట కొక డిపో కలదు. ఎల్లప్పుడును 140 కుక్కలుండును. కుక్కలును, వాటినుపయోగించు వారును కలిపి తర్ఫీదు చేయబడి, పోలీసు స్టేషనులకు పంపబడుదురు

ఒక్కొక్కనికి రెండేసి కుక్కలు వంతున తర్ఫీదు చేయబడుట కివ్వబడును. కుక్కలు మందలుగను బోనులలో వుంచబడును. వాటిని కొంతకాలముతర్వాత బయట విడిచెదరు. మొట్టమొదటనుండియు, మనుషుని వాసన కనిపెట్టుటయందే విడువబడును.

మొదటి రెండు మాసములలో చక్కని విధేయత నేర్పబడును. ఈదుట, నిచ్చెన లెక్కుట, దాచిపెట్టిన వస్తువులను వెదకితెచ్చుట, ఎగిరి దూకుటయందు ప్రావీణ్యత గరపబడును. తర్వాత యందు అడుగులజాడ కనిపెట్టుటయందు అభ్యాసము గఱపబడును. మొదట ఒక నేటివ్ వెళ్లును. అతనిజాడ కనిపెట్టి కుక్కలు వానిని పట్టుకొనును. ప్రారంభములో మనిషి వెళ్లిన వెంటనే కుక్కలు పంపబడును. అలవాటుపడిన కొలది 72 గంటలు తరువాత పంపినను కూడ జాడను కనుగొనగలవు. ఈ కుక్కల ఖరీదు 80 పౌనులు. ఇవి ఇతరులు యిచ్చిన ఆహారమును గైకొనవు. అందుచేత నేరస్థులు వీటికి విషమేదైనను యిచ్చి వీటినుండి తప్పించుకొనుట దుర్లభము.

ఈ కుక్కలలో డోబర్‌మాన్ - పిన్‌షర్స్ జాతికి చెందిన కుక్కలు చాల శ్రేష్టమైనవి. వీటిని తర్ఫీదుచేయుట కష్టముకాని దొంగలను పట్టుకొనుటలో చాల తెలివితేటలు గలవి.

నేరస్తుని పాదముయొక్క గుర్తు దొరికిన చాలును. దానిజాడ ననుసరించి కుక్క వెళ్లగలదు. పెద్ద నగరములయందేమి, జనసమూహములందేమి జాడ తప్పిపోకుండా పోగలవు.

ఒక కాలిజాడవల్లనే కాదు. దొంగలు తాకిన వస్తువు వాసనపట్టికూడ కుక్కలు దొంగలజాడ కనుగొని పట్టుకొనగలవు.

ఒకరాత్రి హత్యానేరమొకటి జరిగెను. హత్యజరిగిన స్థలమందొక అడుగుగుర్తు కాన్పించెను. ఈజాడ ఒక కుక్కకు పట్టివ్వబడెను. 8 మైళ్ల యీ అడుగుజాడను కనిపెట్టివెళ్లెను. తరువాత వెళ్లలేకపోయెను. చీకటి యగుటచే ఆపుదలచేయబడెను. మరురోజు వుదయం మరల నేరస్థుల నుండి కుక్క వదలబడెను. ముందురోజు త్రోవన పోక, మరొక మార్గముగా వెళ్లి ఒక కంచెలోని యింటి గదియందొక కంబళిని చూపించెను. యీ కంబళి స్వంతదారుడు అర్ధరాత్రప్పుడు ఆయిల్లు వదలి వెళ్లెనని తెలిసెను. అచ్చటనుండి జాడ తెలుకొనబడి నేరస్తుడు పట్టుకొనబడెను. యీ కేసులో కుక్క 4½ మైళ్లు దూరములోనుండిన నేరస్తుని పట్టించెను.

ఒక రైల్వే స్టేషనులో అంగడియందు దొంగతనముజరిగి ధాన్యపు బస్తాలు కొన్నిపోయెను, నేరస్తుడు రైల్వేస్టేషను దగ్గరయుండిన మరొక అంగడిలో కన్నముచేసి రు. 14-12-6 ల వెలగల వస్తువులను దొంగలించెను. రెండు జతల అడుగులు, బూట్సులు నేరస్తులవి పట్టుకొనబడెను. వీటి ఆధారమున కుక్కలకు నేరస్తులజాడ యివ్వబడెను. మొదట 8 మైళ్లు వెళ్లినది. నిష్ప్రయోజనమాయెను. రెండవమారు 3 మైళ్లు వెళ్లెను. ఈ మారుగూడ వృథాఆయెను. మూడవమారు నేరము జరిగిన చోటనుండి వదలబడెను. ఈమారు రైల్వే లైను వెంబడి కొంతదూరము వెళ్లి అచ్చటనిలచిపోయెను. విచారించగా అచ్చట ఒకడు రైలు యెక్కి వెళ్లినటుల తేలెను. యీ నేరస్తుడొక స్టేషనులోదిగి మోటారు లారీలో 12 మైళ్లు వెళ్లెను. దరియాప్తుజరిగి దొంగిలింపబడ్డ వస్తువులతోకూడా దొంగపట్టుబడెను. కేసులో 18 మైళ్లు కుక్క దొంగజాడను కనిపెట్టెను.

పండిత డి. గోపాలాచార్యులువారి

జీవామృతము

ప్రస్తుత కాలములో అలసటచే ఆరోగ్యము చెడి, కుక్కిలించి, పటుత్వముతప్పి, నరముల దుర్బలత్వముచేతక్కి, శిరోభారము, పిత్తవికారముచే బాధపడుచున్నారు. ఈవ్యాధులు శరీరమునందు నాటుకొనుటకు ముందుగనే వాటిని పారద్రోలవలెను. దీనికి జీవామృతమొక్కటే శరణ్యము. అది అతి త్వరితముగ రక్తమును వృద్ధిచేసి, నరములను బలపరచి, నష్టమయిన జవసత్వములంతయు కలుగజేసి, మాతనోత్సాహ ఉల్లాసము కల్గించి, సంపూర్ణారోగ్యవంతులుగ చేయును.

ప్రతిషాపులో దొరకును: పెద్ద సీసా రు 3-4-0.
చిన్న సీసా రు 1-12-0.

తయారు చేయువారు: ఆయుర్వేదాశ్రమము
పోస్టుబాక్సు నెం 187, మద్రాసు

జమీందారీలు

చట్ట విరుద్ధమగు సెస్సులు.

(మా ప్రత్యేక విలేఖరి.)

జమీందారీలలో కిస్తులేకాక కొన్ని మామూళ్లు కూడ కిస్తులతోపాటు వసూలు చేయబడుచున్నవి. వెంకటగిరి సంస్థానమందు కొన్ని ప్రదేశములలో కవుని మేరయనియు కోదండరామస్వామి మేరయనియు మామూళ్లుగలవు. ఇవిగాక కిస్తు వసూలు ఖర్చులని రు 1 కి 0-1-6 మొదలు 0-0-6 వరకు ఆయాగ్రామ రైతుల అమాయకత్వమునుబట్టి అనేక గ్రామాలలో వసూలు చేయబడుచున్నది. కేవుళ్ళ మేరలు ఎస్టేటు లెఖలలోనికి పోవునుకాని వసూళ్ళ మామూళ్లు గ్రామములలోనే వాతలైపోవును కొన్ని ఎస్టేట్లలో భూస్వామికి పశువులకు గడ్డిని తోటకు యెరువున్న సప్లయిచేయుట ఆచారము గాకలదు. మరికొన్ని ఎస్టేట్లలో పాలు, పెరుగు కోడుగుడ్లు కొన్న, పెయ్యి, పాట్లేలు, కోళ్లున్న సప్లయి చేయుమను ఆచారముకలదని తెలియుచున్నది. ఈ సెస్సులన్నియు బలవంతముగా వసూలుచేయబడుచున్నవి. యీలాటి గొప్ప భూస్వాముల దుర్వ్యవహర్తనమును అణచివేయుటయే యీ సెక్షనుయొక్క ముద్దేశ్యము.

యీలాటి వసూళ్లు చట్టసమ్మతమైనవికావు. అమాయకత్వములన్ను, విద్యా శూన్యతలన్ను, రైతులు నిరోధించుటకు ధైర్యము, సంఘబలము లేక చెల్లించుచున్నారు.

1934 సం॥ ఎస్టేటుల్యాండు సవరణ చట్టమందు 185 సెక్షనులో అక్రమ సెస్సులగురించి యిటుల చెప్పబడివున్నది. "ఏ పేరు పెట్టియైనగాని, ఏ పాపు పెట్టియైనగాని చట్ట సమ్మతముగా చెల్లింపబడిన కిస్తుతోకూడ అధనంగా రయితుల వద్ద నుండి భూస్వాములు నిర్బంధించి తీసుకొనగూడదు. రైతులు స్వబుద్ధిగా యిచ్చినను పుచ్చుకొన కూడదు. ఫన్నుకుజాస్తిగా జేసినైను రైతులు చెల్లించుటకై చేసికొను ఒడంబడికలను, మరతులను ఏవియు న్యాయమైనవికావు. చెల్లుబడికావు."

అక్రమంగా వసూలు చేయబడినపుడు రైతులు ఏమి చేయబడలయు ననుదానిని గురించి సవరణ అక్టులో 186 వ సెక్షనుయందు నిర్వచింపబడియున్నది. చట్టప్రకారము చెల్లింప వలసియుండు పన్నుకు ఎక్కువగా రయితు వద్దనుండి ఏదైనను భూస్వామిచే నిర్బంధించి యైను, లేక నిర్బంధములు లేకను తీసుకోబడినో, అట్లు నిర్బంధించి తీసుకోబడిన మొత్తముతో లేక తీసికోబడిన దాని విలువను కలెక్టరు వారివద్ద దావా వేసి వసూలుచేసి కొనవచ్చును. కలెక్టరువారికి యుక్తమని తోచుప్రకారము నూటి రూపాయలు మించకుండను, లేక భూస్వామి వసూలుచేసిన అక్రమ పన్నుగాని లేక తీసికోబడిన దాని విలువయొక్క రెండింతలు నూటి రూపాయలకు మించినయెడల, ఆ మొత్తమునకు లేక విలువకు రెండింతలకంటె మించకుండను, జుల్మానా రూపముగా రాబట్టుకొనుటకు రైతు హక్కుకలిగి యుండును. బెంగాలులో అక్రమ సెస్సులు వసూలు చేసినందుకు రు 200 లున్ను, పలాబలు, మధ్యవర్తిత్వాలు యందు రు 500 లు జుల్మానా విధింపబడును.

బెనారసు హిందూ విశ్వ విద్యాలయంలో విద్యార్థులందరికీ కరీర వ్యాయామం నిర్బంధం చేయటానికి ఆలోచిస్తున్నారు.

అఖిల భారత కర్షక సమావేశము.

రంగా గారధ్యక్షత క్రింద మే 19 వ మద్రాసులో

మే 19 వ మద్రాసులో 11 గంటలకు శ్రీకాకినాడుని వాగీశ్వరరావుపంతులుగారి "శ్రీకారు" నందు జరుపబడును. ఆచార్య రంగాగారు అధ్యక్షత వహించెదరు. శ్రీమతి కమలాదేవి చటోపాధ్యాయిగారిచే ప్రారంభోత్సవము జరుపబడును శ్రీ కొలూరి రాజేంద్ర ప్రసాదుగారు మధ్యాహ్నం 12 గంట యీ సమావేశమునందు కర్షకులకు కార్యక్రమం సందేశము ఒసగెదరు. అఖిల భారత కర్షకుల ఫెడరేషను స్థాపించుట యీ సమావేశ ఉద్దేశ్యము. వివిధ రాష్ట్రీయులలోనుండు కర్షక సంఘముల నొక ఫెడరేషనులో చేర్చుటకొక ఆర్గనైజింగు కమిటీ నియమింపబడును.

జలంత్రా జమీను

రైతు ప్రచారము.

పశువుల బీళ్లను పట్టాలకిచ్చుట

(గాతు లచ్చన్నగారు)

మే 11-10-1985 దీని, శ్రీయుతులు బెందాళం గవరయ్య, మే గోవిందరాజులుగార్లు, మేను మైజమిత్రాయందలి ముఖ్యగ్రామమగు జలంత్రాకోటకు, జమీందారి రైతు సంఘ స్థాపనకై జమీందారి రైతుల మహాజనసభ జరిపించుటకుగాను, యేర్పాటులు గావించుటకై కాడలితిమి. గ్రామ రైతులందరును ఆదర భూయ్యకముగా నొకచోట సమావేశమైరి. ఆ సమావేశమున, ప్రస్తుతము రైతులు లోనగుచున్న నికృష్ట ఆర్థిక నైతిక రాజకీయ దాస్య బీభత్సము గూర్చియు, రైతుల ప్రస్తుత కష్టములకు తోడుగా, ముందుకు ఎదురొక్కిన బోవుచున్న దుర్భర దారిద్ర్య కష్ట పరంపరల గూర్చియు, ప్రస్తుతమున రాష్ట్రిములోను, శ్రీయుతులు ఆచార్యరంగా, కె. మంజేశ్వరశర్మ, కే. వెంకట్రామానాయుడు, పు. శ్యామసుందరరావు, న్యా. నారాయణమూర్తి మొదలగు ప్రముఖుల నాయకత్వమున జరుగుచున్న రైతుద్యమము గూర్చియు, రైతు సంఘావశ్యకత గూర్చియు, రైతులకు తెలియపరచి సారము. రైతులు శాంతముతో శ్రద్ధతోవిని, జమీనందుగల యిబ్బందులను గూర్చి యీ దిగువ రీతిగా తెలియజేస్తూ: మహాజన రైతు లసభ త్వరలో ఆహ్వానించి, జలంత్రా జమీందారి రైతు సంఘమును స్థాపించుటకు ఉత్సాహమును, ఆతురతను ప్రకటించిరి. యీసభ ముందుగా జమీనందుగల యన్ని గ్రామములయందు ప్రచారము గావించి యీసెల 25 వ తేదీలోగా మరు పుటకు నిశ్చయించడమైనది.

జలంత్రా జమీనందుగల యిబ్బందులు-

యీ జమీకి పూర్వమందు ఒక ప్రత్యేక జమీందారు చేతిలోనుండి, తదుపరి జమీందారు ఋణగ్రస్తుడగుటచే జమీకి వేలంకాబడి దరిమిలా విజయనగర సంస్థానమునకు సంక్రమింప బడినది. జలంత్రా జమీ సంవత్సర రెవిన్యూ మొత్తము 90 వేలకు పై బడియున్నది. ఒకటవ నెంబరు రేటు రు 8/లు యున్నది. యీ రేటుగల భూములయందు, యొకరాకు రు 25/లు విలువ పంటపండుట అరుగు. మెట్టలకు 2½ : 4½ గంటల వరకు యున్నది. యీకాలపు జమీందారులకు గల సహజమైన ఆచారముల ప్రకారముగానే, యీ జమీనందుకూడ జమీందారుల ఉద్యోగులు జులుము, అక్రమమైన జప్తులు గావిస్తూ, రైతులను భయకంపితులుగా చేసి వీరి రైతులను పీడిస్తూ, అక్రమచర్యలు గావిస్తూ కిస్తులను వసూళ్లు చేయుచున్నారు. అడవులనుండి కట్టెలు తెచ్చుకొనుటలో జమీందారు వారికే కాకుండా, దౌర్జన్యచర్యలచేసి నిర్బంధించు చుండుటచే, రైతులు భీతిచే అతిశీఘ్ర విధిగా అనవసరముగా అనవస్తవైన యిసాయిలను వానికి కూడ కొందరు కిస్తు చెల్లించుచున్నారు. ఇందు మూలముగా జమీందారుకు 10 వేల రూ॥ల పైబడి ఆదనకిస్తు చెల్లించుటలోటాటు, పై యిసాయిలను అసామికి 6 వేలకు పైగా రైతులు చెల్లించుకొనవలసి వచ్చుచున్నది. జమీందారువారు యీ యిసాయిగారి చర్యలకు తోక్యము తీసుకొనక పోవుటచే రైతులు అనేక వ్యయ ప్రయాసలకు లోనగుచున్నారు. అనేకవోట్లలో పశువుల మేతకై విడిచి పెట్టియున్న మొత్తపు భూభాగములను సాగులోకి తెచ్చి పట్టాలొసగి కిస్తులు వసూలు చేసుకొనుచున్నారు. ఇప్పటి వరకును జలంత్రాకోట తత్పరిసర గ్రామము లనేకములలో పశువుల మేతకు వినియోగపడుచున్న 60 యా॥ పైబడియున్న భూములను, నేడు సంస్థానమువారు తమ ఆదాయము వృద్ధిచేసుకొను తలంపుచే పట్టాలిచ్చెదము కొండరులను పెట్టవలసినదని ప్రచారము చేయుచుండుటచే పశువులకు మేతలేక పోవును గదా యని షుమారు 15 గ్రామముల రైతులు తల్లడిల్లుచున్నారు. ప్రస్తుత ఫసలీలో అసాధృష్టిచే అనేక గ్రామముల భూములు పూర్తిగా ఉభాలుకాలేదు. ఉభాలు జరిగిన యేకొలది గ్రామముల కొంత భాగములయందు వర్షముజేమిచే పశువుల మేతకు పనికి వచ్చేటందుకు గడ్డికూడ అగుటకు వీలులేకుండా పూటిలో సంతి విధముగా దరిచేనులు ప్రారంభమండే మాడిపోవుచున్నవి. అందుచే పై వచ్చే యేడాదికి దరి పండించుకొనుటకు విత్తనముల ఆధారము లేకపోవుట సరేగదా, అప్పటివరకు బ్రతికుండుటకు జీవనాధారము లేదుగదా, దేవుడా యని రైతులు అల్లాడుచున్నారు.

నెల్లూరుజిల్లా రాజకీయ మహాసభ

మే 28-9-25 దిన జరిగినట్టి జిల్లా సంఘ సామాన్య సమావేశమందు, రాబోవు డిసంబరు మాసములో నెల్లూరు పురమున జిల్లా రాజకీయ మహాసభను జరుపవలసినదిగా తీర్మానించి, ఆహ్వాన సంఘము చేశ్వరరి సభా కార్యక్రమము నకు తోడ్పడుటకుగా, యీ క్రిందివారిని ఒక ఉపసంఘముగా ఎన్నుకొనుచేసిరి. జిల్లా పౌరులందరును అన్నివిధముల తోడ్పడి సభను జయప్రథ మొనరింప ప్రార్థన.

ఉప సంఘము.

(1) శ్రీయుతులు. వెన్నెలకంటి రాఘవయ్య
(2) " గండవరపు హనుమారెడ్డి
(3) " బెజవాడ గోపాలరెడ్డి
(4) " బొమ్మా శేషారెడ్డి
(5) " కటికనేని కళ్యాణరావుగార్లు

గండవరపు హనుమారెడ్డి,
ప్రధాన కార్యదర్శి.
నెల్లూరుజిల్లా కాంగ్రెసు.

మరల టోలుగేట్లా?

చెన్న రాష్ట్రంలో జిల్లాబోర్డులయొక్క ఆదాయములను అధికము చేసుటకుగాను ప్రభుత్వము వారు కొన్నిప్రదేశములలో మాత్రమే మోటారు బండ్లుకాట్టి బండ్లకు టోలుగేటుపన్ను మరల విధింపదలచి యున్నటుల తెలియుచున్నది. కేవు స్థలములందును, రాష్ట్రీయ సరిహద్దులందును, సంస్థాన సరిహద్దులందును, విశేషపెట్టిళ్ళాటుల సరిహద్దులందును యిట్టిబండ్ల రాకపోకల గూర్చి జిల్లా కలక్టరుల నుండి వివరములు కోరబడినవనియు తెలియు చున్నది.

జస్టిసు పార్టీవారు, బొబ్బిలి రాజాగారు తాము టోలుగేట్లు తొలగించి ప్రజలకు యెంతో మేలు చేశామని డప్పు వాయించుచున్నారు కే 2-8-25 ది జరిగిన తిరుత్తని మహాసభయందు మాట్లాడుచు జస్టిసు పార్టీవారు టోలుగేట్లు తీసివేయించి రైతులకెంతో వుపకారము చేశామని బొబ్బిలి రాజాగారు చెప్పిరి ఇప్పుడు బొబ్బిలి రాజాగారు గాని, జస్టిసు పార్టీవారుగాని టోలుగేట్లను పునరుద్ధరించుటకు ఒప్పుకొందురా? జస్టిసు పార్టీవారు రైతులకు ఎన్నో మేళ్లు కలిగించనున్నామని చెప్పేదాన్ని రుజువు చేసుకోవలసిన తరుణం సమీపించింది. చూద్దాం వీరిమాటలలోని యథార్థం.

నకలు మందులను చూచి మోసపోకుడు.
40 సంలుగా ప్రఖ్యాతి జెందినది. కేవలము బాధసాధని.

అమృతాంజనము



అన్ని నొప్పులకు దివ్యామృతము.

శిలనొప్పుల నూన్పును, వాయుపోటులను కాపును పార్శ్వపు నొప్పుల బారదోలును, పోట్ల పొగొట్టును, వెణుకుల ఛేదించును, వాపుల రూపుమాపును. దద్దును తగ్గించును, దురదను తొలగించును.

అమృతాంజనము డిపో,
మద్రాసు, బొంబాయి, కలకత్తా.

జిల్లాబోర్డు ఎన్నికలు

జస్టీసు అభ్యర్థులు మారుపేమములు వేయుట.

కాంగ్రెసుకు విజయసూచనలు.

చిత్తూరు, అనంతపురం, బళ్ళారి, పశ్చిమగోదావరి, టిన్నెవల్లి జిల్లాబోర్డుల ఎన్నికలలో నామినేషనులు 12 వ తేదీన దాఖలు చేయబడినవి. ప్రతిజిల్లాయందును కాంగ్రెసు అభ్యర్థులు నిలబెట్టబడిరి. చిత్తూరుజిల్లాలో 12 మంది కాంగ్రెసువాదులు పోటీచేసి యొన్నికొనబడిరని తెలియుచున్నది. అనంతపురం జిల్లాయందును 12 మంది కాంగ్రెసు వాదులకు పోటీలేదు.

ఆంధ్రరాష్ట్ర సివిక్ బోర్డువారు చిత్తూరు, అనంతపురం, బళ్ళారి, కర్నూలు జిల్లాలలో పర్యటనముపల్లి అభ్యర్థులను నిలబెట్టిరి. కాని జస్టీసు పార్టీవారి అభ్యర్థుల నియామకము గురించి ఎచ్చటను గన్పించుటలేదు. ఎన్నికలకు ముందుగనే జస్టీసు నాయకుల మనుగొనువారు గుంటూరున 14 వ తేదీ సమావేశము గావించియుండిరి. పార్టీ ఫండుకై ద్రవ్యమును పోగుచేయ సమకట్టిరి.

అసెంబ్లీ ఎన్నికలలో జస్టీసు అభ్యర్థులకు సరియైన ప్రచారము లేకపోవుట చేతను, కాంగ్రెసువారు అపరిమితప్రచారము కలుగుట చేతను కాంగ్రెసు అభ్యర్థులకు అఖండవిజయము చేకూరెనని వారొనుచున్నారు. అసెంబ్లీ ఎన్నికలు పోనిండు శాసనసభకై ఎలక్షనులలో కూడ జస్టీసువాదికి తీరని అవమానము కలిగెను. మూడవ పరీక్షాసమయము 28 వ తేదిన రానున్నది

జస్టీసు నాయకులు జస్టీసు పార్టీకన్న మించిన రాజకీయ సంస్థ మరొకటి లేదనుచున్నారు. ఇదియే నిజమైనచో జరుగనున్న జిల్లాబోర్డు ఎన్నికలలో తమపార్టీ అభ్యర్థులను పార్టీ నామధేయముతో ఎందులకు పెట్టకూడదు? కాంగ్రెసుకు ప్రత్యర్థులు "స్వతంత్ర" పార్టీ అభ్యర్థులనుని కొందరు నామినేషనులు దాఖలుచేసిరి. మరి కొందరు తా మేపార్టీకి చెందినవారో తెలియదు. కడకు టీ పార్టీలో వీరందరుకలసి పోదురేమో. జస్టీసుపార్టీ పేరు పెట్టుకొనిన పుష్పనీళ్లయినను పుట్టనియా వీరిధ్యయము? ఇటుల దొడ్డిదోవన బోర్డులలోదూరి ఎన్నాళ్లు తుల్లిపోయిన జస్టీసు పార్టీని నిలబెట్టగలరు. వీరి టక్కుటమారములకును, వేషములకు యింకను ప్రజలు మోసపోవుదురనియా వీరిఆశయము? కాంగ్రెసువారు ఎన్నికలను బహిష్కరించియుండినచ్చాళ్లు వీరి ఆటలు సాగుటకు వీలుండెను. కాని కాంగ్రెసువారు, దేశమునకై ఎంతో త్యాగము జేసిన పార్టీ అభ్యర్థులు జేలవిముక్తికై కైర్లయందు యెన్నియో ప్రాణముల పైకము అర్పించిన కాంగ్రెసు అభ్యర్థుల ఎదుట జస్టీసు వారమని నిలుచుటకు ధైర్యస్థయిర్యములు ఎచ్చటనుండి రాగలవు.

ఓటరులు కాంగ్రెసుయండే ఎక్కువ అభిమానము, విశ్వాసము కలిగియున్నారని తెలియుచున్నది. కులకక్షలకును, స్వల్పపార్టీ విభేదములకును తావియ్యక, ఓటర్లు తమ అమూల్యమగు ఓట్లను కాంగ్రెసు అభ్యర్థులకే యిచ్చి, కాంగ్రెసు ప్రతిష్ఠను మరొకమాటు ప్రపంచానికి చాటినున్నారు.

గ్రామస్థుల స్థితిగతులను అభివృద్ధి పరచుటకు రాష్ట్రమంత్రిమండలిలోను సంయుక్తరాష్ట్రీయ ప్రభుత్వమువారు ఆరోగ్య కేంద్రస్థానములను స్థాపించుటకు యేర్పాటుల చేయుచున్నారు.

"ప్రతిగ్రామమునకొక సేవకుడు కావలెను"

రాత్రింబవళ్లు జేకసేవయండే వినుగ్నులైయుండు సేవకు లవసరమైన సమయము వచ్చినది. ప్రతిగ్రామమున కొక్కొక్క సేవకుని సంపాదింపగలిగి వుండినచో మనము ఎంతో పనిచేసి యుండెడివారము. కాని ఆపని చాలాకష్టమైనది. అసమస్యను ఎటుల పరిష్కరింపగలమో తోచకున్నది. ఎప్పటికైనను కాంగ్రెసు ప్రతిగ్రామమందును నిరంతర జేకసేవకుని సంపాదింప బలసియున్నది.

మనకు కాబలసినంతమంది దొరకెదరని సామాన్యము. సేవకులందరు స్వచ్ఛంధ సేవకులుగ నుండవలెను. జేతనములపై యింతపెద్ద సిబ్బందిని నియమించినచో ఎటువంటి సంస్థగాని జయప్రదముగ పనిచేయ జాలదు.

భావికాలమున యీనిధమగు సేవకులు అత్యవసరము. కాంగ్రెసు వాకేవిధమైన కార్యము చేయు వూనినను స్వార్థరహితులు, వుత్సాహపూరితులగు స్వచ్ఛంధ సైనికులు ప్రతియొటను అవసరము. వీరే గ్రామ వుజ్జీవనిర్మాణ సేవకేయగలవారు. కాంగ్రెసువారు తలంచబోవు ఎన్నికలయందును, నిర్మాణ కార్యక్రమమందును, స్వీయర స్వరాజ్య సంపాదనయందును జీవకళను కలిగించగలవారు వీరే."

హిందూ పత్రికా విశేషఖరి బాలూ రాజేంద్రప్రసాదుగారిని మద్రాసు సెంట్రలు స్టేషనులో సందర్శించగవారు పైవిధముగ చెప్పిరి.

(1-వ పేజీ 4-వ కాలము తరువ)

ఆయుధ సామాగ్రి కొట్టుపైబాంబులు.

మామువిమానములు మాకాలిప్రాంత్యమునుండి తిరిగివచ్చుచు మాకాలినగరము సమీపమున నున్న దెబ్రేజియను నగరమునందలి అబిసీనియనుల ఆయుధసామాగ్రికొట్టుపై బాంబులను వేశిరి. అబిసీనియులు గుపాకులతో విమానముల పైపుగురిపెట్టి కాల్చిరి. ఆయుధసామగ్రి కొట్టులన్నియు మండిపోయినవి.

బాంబులవర్షము.

యుద్ధము ప్రారంభమైనది మొదలు యిప్పటి వరకు ఇటలీసైనికులు మొత్తముమీద 850 బాంబులను ప్రయోగించిరని తెలియుచున్నది ఈబాంబులు పా 35 మొ॥ 100 బరువు కలిగినవి. వీటిప్రయోగమువలన ఎతియోపియాలో సైనికు లుగాక సామాన్యజనులు 10 వేలమంది మరణించిరని తెలియుచున్నది. యీబాంబులయందు క్లోరీను అధికముగ ఉపయోగింపబడియుండుట చే, బాంబులుపేలగనే అందుండి వచ్చువిషవాయువు చుట్టుప్రక్కలనున్నవారికి ఊపిరితిరుగకుండచేయును.

మనులోని కొండుకుకు అపాయము తప్పుట.

మనులోని కొండుకు బ్రూనోమనులోనిగారు మాకాలిప్రాంత్యమున వాయువిమానముపై పోవుచుండగ అబిసీనియాసైనికులు విమానపై తుపాకులుకాల్చిరి. బాలంతుపాకిగుండ్లు విమానమునకు తగిలినవి. బ్రూనోగారికొట్టి అపాయము తగుల లేదు.

అబిసీనియనులు తిరుగుబాటు.

గొజ్జాంప్రాంత్యమునందున్న అబిసీనియనులు తమరాయకునిపై తిరుగుబాటు గావించిరని తెలియుచున్నది.

భారతీయులు దేశమున తిరిగివచ్చుట.

ఆబెటినుండి వచ్చిన 114 మంది, ఏడను నుండి 621 మంది భారతీయులు భారతదేశమునకు 14 వ తేది ప్రయాణమైరి.

కలకత్తా ఇటలీ కాన్సులు ప్రకటన.

అక్టోబరు 10 వ తేదిన పైగ్రిప్రాంతమున గొప్పలకుబడిగల అబిసీనియా జాతినాయకులు ఏలిసెలాసిగబ్రగారు వేలకొలది సైనికులతో ఇటలీ సైన్యాధిపతి జెనరలుగారిని సందర్శించి తాను ఇటలీపక్షముచేర సంసిద్ధులైయున్నట్లు తెలిపెను. మరుసటిదినము డెగ్రీ అసా అరేఅను

కాంగ్రెసు అధ్యక్షునిరాక ఫిల్ము

కాంగ్రెసు అధ్యక్షులగు బాబురాజేంద్రప్రసాదుగారు నిన్నటినాడు మద్రాసు వచ్చినపుడు సెంట్రలు స్టేషనువద్ద సన్మానము ఒసంగబడినప్పటి దృశ్యములు సారు ఇండియానుఫిల్మ్ కార్పొరేషనువారు ఫిల్మ్‌తీసిరి. 15 వ తేది మధ్యాహ్నము ఆకంపెనివారికి శ్రీబాగులో అధ్యక్షుని ఉపన్యాసమును హిందీభాషలోను ఇంగ్లీషులోను రికార్డు చేసిరి.

"మహాత్మా" చలనచిత్రము

ప్రభాతటాకీస్ లిమిటెడ్‌వారు మహాత్మా యను చలనచిత్రమును తయారుచేసిరి. ఈఫిల్ములో హరిజన ప్రచారము విశేషముగా నున్నదను కారణమున ఫిలిమ్ సెన్సార్ల బొంబాయి బోర్డువారు దానిని అంగీకరింపలేదు. పేరు మహాత్మాయైనందునను, ఇతివృత్తము గాంధి మహాత్మునిచే గావింపబడుచున్న హరిజనోద్యమ ప్రచార మగుటచేతను, బోర్డువారు బాధక సలపనట్లు తెలియుచున్నది. కావున యీవిషయమును బొంబాయి ప్రభుత్వమువారు హోం డిపార్టుమెంటుకు నివేదించిరి.

బొగ్గునుండి పెట్రోలు

హైడ్రో కెనరేషన్ అను నవీనపద్ధతి ననుసరించి బొగ్గునుండి పెట్రోలును వ్యాపారనిమిత్తమై విరివిగ తయారుచేయ బ్రిటిష్‌వారు ప్రయత్నించుచున్నారు. ఇతరవిధముల పెట్రోలు యెంతవరకు తయారగుచున్నదో యీవిధంగా అంతపెట్రోలు తయారు కావచ్చునని తెలియుచున్నది.

బ్రిటనులో కార్మికపక్షసభయందు జాతిసమితి నిర్బంధచర్యలు సైకొనవలెనను కార్యనిర్వాహకవర్గమువారి చర్యను బలపరచు తీర్మానము 2,68,000 ఓట్లు అనుకూలముగను 1,02,000 ప్రతికూలముగను అంగీకరించబడెను.

మరియొక నాయకుడు ఇటలీపక్షము చేరెను. సేనలు స్వాధీనపరచుకొనిన ప్రాంత్యమునందు పరిపాలనము జరుపుటకై ఇటలీ సైన్యాధికారులు అన్ని ఏర్పాటులను గావించుచున్నారు.

పండ్లు కట్టబడును

డాక్టర్

యం. కె. కోరాగారి

దంత చికిత్సాలయము,

ట్రంకురోడ్డు, నెల్లూరు.



ఆహారమును కాసుగా నములుదు! తీర్గకి పెంపొందించుకొనుదు! ఆరోగ్యమును పొందుము! చెడిన, పూడిన దంతములను పూర్తిగాగాని విడివిడిగా ఒక్కొక్కటిగాగాని కట్టించుకొని, సౌందర్యమును పొందుము. యంత్రములుగదు!

సౌందర్యమే సౌఖ్యము.

దంతులసెట్టు గ్యారంటీ ఉపయోగము

దంతములకు, చిగుళ్లకు సంబంధించిన అన్ని వ్యాధులలో మాసలహాతీసుకొని చికిత్సచేయుము చార్జీలు నులభము. అందరకు అందుబాటుగా నుందుము.

తేనెకాదిసుగంధతైలము

తలమెరుగునకు వుపయోగించుకొన్న పార్శ్వపు తలనొప్పి కండ్లుమంటలు చిరకాలముండి బాధించు తలనొప్పులను నివారించి పెంట్రుకలను కుచ్చుల వలె పెంచును.

4 ఔన్సుల సీసా రు .0—8—0.

తిమిరభాస్కరాంజనము

కండ్లకు కాటుకగా నుపయోగించిన మసకలు కేటీకట్టి, తిమిరములు, నీరుకాచుట (క్యాటరాక్టు చూపు వంటి రెండుగా కనుపడుట మొదలగు చూపునకు సంబంధించిన కంటి వ్యాధులను పోగొట్టును.

విశ్వనాథ ఆయుర్వేద వైద్యశాల,

హెడ్డాఫీసు బ్రాంచి

కోవూరు. ట్రంకురోడ్డు, నెల్లూరు.

వీనపద్ధతి! ప్రత్యక్షనిదర్శనం!!

అత్యద్భుత జాతక ఫలితములు

జననకాలం తిథి, వారం, నక్షత్రం. జననస్థలం పంపవలెను.

ఒక సంగతి విదశాఫలములు, కొంత సంగ ముఖ్యాంశము స్వభావము రు- 2-0-0

ఒకదశకు భుక్తిఫలములు 6-0-0

జాతకం లేని వాటికి సాంఖ్యశాస్త్ర ప్రకారమున్న, కేఖాశాస్త్ర ప్రకారమున్న వ్రాయుటకు ఒక సంగఫలితములు. స్వభావము ముఖ్యాంశములు. రు- 8-0-0

12 సంఖ్యలు- పాస్తమద్ర నకలు పూర్తిశాస్త్రము వ్రాసిపంపవలెను- బొట్టేటి ప్రత్యేకం- జ్యోతిషవిద్వాన్ ఇవటూరి మల్లికార్జునరావు, మాదిపాడు, కొండాలి, గుంటూరుజిల్లా.

కాళహస్తి చందాదార్లకు

పుదిణి ఆదెయ్యగారిని కాళహస్తి తాలూకాలో మాచందాలు వసూలుచేయుటకు ఏజెంటుగా నియమించాముగాన చందాలు వారికరంగా చెల్లించి రశీదు తీసుకోవలెను.

మేనేజరు

చందాదారులకు.

29-9-35 తేదితో చందాఅయిపోయినవారలు తిరుగా వెంటనే చందాలు చెల్లించ ప్రార్థన.

మేనేజరు.

జమీన్ రైతు
శుక్రవారము.
18-10-35

రాయభారము.

కాంగ్రెసు అధ్యక్షులు రాజేంద్రబాబుగారిని, నాగేశ్వరరావుపంతులు, రంగా, గిరి, గద్దె రంగయ్యనాయుడుగారలు ఈనెల 17 తేది మద్రాసులో దర్శించి కార్మిక, కర్షకుల కనీసపుహక్కుల గూర్చి నివేదించిరి.

వెనుక కాంగ్రెసువారు కరాచీసమావేశములో కార్మికకర్షకుల ప్రాథమిక హక్కుల నిర్ణయించిరి. కాని విపులీకరించలేదు. ఆకారణమున దేశములో కార్మిక, కర్షకులలో కొంతఅనుమానమునకు కారణమేర్పడినది. కావున రాయభారవర్గమువారు నివేదించుటలో వీరి కనీసపు కోర్కెలను స్పష్టముగా కరాచి ప్రాథమిక హక్కులలో చేర్పవలెనని కోరిరి.

రాజేంద్రబాబుగారి సమాధానము ఆనందదాయకముగనే యున్నది. కాని లాభములేదు. కాంగ్రెసువారి ప్రోగ్రాములో కార్మిక, కర్షకులను గూర్చిన వాంశములు లేవు. అవసరమువచ్చినపుడు పేదరైతులకు సాయపడుట లేదనిచెప్పుటకు సాదృశ్యములెన్నియోగలవు. కాంగ్రెసు దృష్టిలో భేదభావములకు తావు లేకున్నను నాయకులభావములలో అట్టి పాక్షికదృష్టి పొడకట్టుచున్నది. కావుననే కార్యక్రమమందు కార్మిక కర్షకుల ముఖ్యవిషయములగూర్చి తలపెట్టకున్నారు. రాజేంద్రబాబుగారు చెప్పినట్లు కార్మిక కర్షకుల కష్టములు ఒకరాష్ట్రమునకు మరియొకరాష్ట్రమునకు భేదముగలదన్నట నిజమే! కావుననే అఖిలభారత కాంగ్రెసువారు ఆయారాష్ట్రముల పరిస్థితులగూర్చి విచారించి తగుప్రణాళికను ఇదివరకె సిద్ధపరచియుండవలసినది. గడచిన అర్థశతాబ్దములోను ఈ కార్యక్రమమున కేలగడంగలేదో దురూహ్యము. ఈఉదాసీనమువలననే కాంగ్రెసు, ధనికుల హస్తగతమగుచున్నదను అపోహలు దేశములో కలుగుచున్నవి.

కార్మికులు, కర్షకులు హెచ్చుమంది విద్యాహీనులు. నాయకుల అనుయాయులై తలలొగ్గువారు. ఎట్టిత్యాగమునకైనను సంసిద్ధులు గడచిన జాతీయపోరాటములందు వీరుజూపిన త్యాగమే కాంగ్రెసు విజయములకు ముఖ్యకారణము.

కాని తమ హక్కులగూర్చి కాంగ్రెసుతో పోరాడుశక్తి యింకను రాలేదు. కావుననే నాయకులు వారి యవసరముల పట్ల ప్రవేశము కల్గించుకొని వారికష్టముల నివారించిన కాంగ్రెసునందు వారికి భక్తిశ్రద్ధలు హెచ్చి ఆపదలయందు ఆదుకొనుదురను నమ్మకముతో ఎంతటి త్యాగమునకైనను అవసరమున సంసిద్ధులై ముందుకురికెదరు. కాంగ్రెసువారిందుకు వెంటనే త్వరపడవలెను.

చిత్తూరు ఎలెక్షన్.

చిత్తూరు జిల్లాబోర్డు నామినేషనులు గత 12 తేది జరిగినవి. ఎన్నికలు ఈనెల 28 తేది జరుగనున్నవి. కాంగ్రెసువారు 12 మంది పోటీలేకనే ఎన్నుకొనబడిరి. తిరుత్తని జమీన్ రైతు సంఘమువారు అనుమానించినట్లేకాంగ్రెసుకు ఎదురుదిరిగిరి. ఇది ఆంధ్రజమీన్ రైతులకు తీరని కళంకము. నాయుడుగారు జీవించియున్న ఇంతటి అపవాదమునకు ఆస్కారముండియుండదు. వేలంజేరి సర్కిలులో కట్టమంచి రామలింగారెడ్డిగారికి వేమన వెంకటాచలం నాయుడుగారు పోటీ నిల్చిరని వినుటకే సిగ్గగుచున్నది. స్వార్థదేవతావేసించినపుడు మానవులదృష్టిలో నిమ్నోన్నతములకు తావెక్కడిది? ఓటరులగు రైతులుకండ్లుమూసుకొని స్వార్థపరులగు నాయకులమాటల ధిక్కరించి వెనుకటి అసెంబ్లీఎన్నికలవలెనే కాంగ్రెసు పేరును నిలువబెట్టి శ్రేయస్కాములగుదురని ఓటరుల నర్థించుచున్నాము.

రాజేంద్రప్రసాదుగారి స్వాగతము

అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులగు బాబురాజేంద్ర ప్రసాదుగారు 14 తేది ఎక్స్ప్రెస్సులో మద్రాసు చేరిరి. మార్గమధ్యమున ప్రతిరైల్వేస్టేషనులోను పురప్రముఖులచే సన్మానముగావింపబడి, ప్రజలకు కాంగ్రెసుపట్ల గల భక్తి, విశ్వాసములను చూపిరి. మద్రాసునందు గావింపబడిన అత్యద్భుత సన్మానము, బ్రహ్మాండమైనవుత్సవము, పౌరులు కనపరచిన వుత్సాహము కాంగ్రెసుయందు ప్రజలకుగల అభిమానమును, ప్రేమను, ప్రపంచమునకంతటికి చాటగలవు.

హిందూపత్రికా విలేఖరి వీరిని సందర్శించినపుడు వీరుదెల్పిన సందేశము ప్రపంచమంతటికి ఆదర్శప్రాయముగనున్నది. ప్రతిగ్రామమున కొకస్వచ్ఛందసేవకుని కాంగ్రెసు సంపాదించవలయుననియు, యీవిధము కాంగ్రెసుకార్యక్రమములకు ఎంతయు ఆవశ్యకతమనియు దెల్పిరి. వేతనముమీద నియమింపబడు సేవకులవలన యేసంస్థయు చక్కగపనిచేయజాలదనిరి

ఇటీవలనే జస్టిసుపార్టీవారు ప్రచారమునిమిత్తమై రు 50 ల. భత్యముమీద ప్రచారకుల నియమింప తీర్మానించిరి. కాంగ్రెసువారి ఆదర్శములకును, కార్యక్రమములకును, జస్టిసువారి ఆదర్శములు, కార్యక్రమమునకు గల తారతమ్యము రాజేంద్రప్రసాదుగారి సందేశము చాటుచున్నది.

జస్టీసుపార్టీ చందాపట్టీ

సభలోనే 1 లక్ష 25 వేలు చందాలు

ఈమధ్య గుంటూరులో జస్టీసుపార్టీ సమావేశం జరిగింది. ఆసభలో పార్టీనిధి క్రింద చందాపట్టీ తయారు చేశారు కాకితంమీద. లక్షా ఇరువై అయిదువేలు అప్పుడే సరస్వతీ ప్రసన్నం అయింది.

పట్టీలోని కొన్ని పేర్లు.

1.	బొబ్బిలిరాజా	రు. 25,000
2.	వెంకటగిరి	,, 15,000
3.	మీర్జాపురం	,, 15,000
4.	చల్లపల్లి	,, 15,000
5.	పర్లాకిమిడి	,, 15,000
6.	పి.టి. రాజన్ గారు (మంత్రి)	రు. 5000
7.	ఎస్. కుమారస్వామిరెడ్డిగారు	,, 5000
8.	కుప్పస్వామి చౌదరిగారు	,, 2500

ఇంగ్లండులో వర్ణ ద్వేషము

ఒక ఇండియాదేశపు రాణి ఇంగ్లండులో ఒక మిద్దెను బాడుగకు తీసుకొను వుద్దేశముతో చూడవెల్లెను. బాడుగ కివ్వబడునని ప్రకటింపబడియుండెను. కాని ఆమెకు బాడుగకుయిచ్చుటకు ఖాళీ యేమియు లేదని చెప్పబడెను.

ఆమెయొక్క ఇంగ్లీషు కార్యదర్శి మరొక మిద్దెను అద్దెకు తీసుకొనెను. ఆమె కుమార్తెతో కూడా ఆమిద్దెను చూచుటకుపోగా, ఆయింటి పెత్తనదారురాలు ఆమిద్దె అంతకుముందే బాడుగకు యివ్వబడినదని చెప్పెను. ఖాళీ లేదనెను. ఈ వర్ణద్వేష వార్త వ్యాపించనందుకై ఇండియా సెక్రటరి ఆఫ్ స్టేటుగారగు జెట్లండు దొరగారు చర్య తీసుకొను చున్నటుల తెలియుచున్నది.

రాజేంద్ర ప్రసాదుగారి ఆంధ్రదేశ సంచారము.

రాజేంద్ర ప్రసాదుగారు ఆంధ్రదేశమునందు నవంబరు తే 10 ది నుండి నెలాఖరువరకు సంచారము చేసెదరని తెలియుచున్నది.

* * *

నెల్లూరులో బస్సుల పోటీ.

అండాల్ మోటార్ సర్వీస్ వారికిని నెల్లూరు బస్సు యూనియన్ వారికిని పోటీ జరుగుచున్నది. తిట్లాటలు, కొట్లాటలు జరుగుచున్నవని తెలియుచున్నది. తే 16 ది నెల్లూరు యూనియన్ బస్సువారు 7 గురు, అండాల్ మోటారు సర్వీస్ వారు 8గురు అరెస్టు చేయబడిరి.

మల్లాం వార్తలు

ఆసాహెబుకు గోడు గుడిపించారు.

ఆసాహెబుపేరు దస్తగిరి. కావురం వీరారెడ్డిపల్లె భూములుండేది వాగట్లు. ఎండని ఎండని పాపం అర్నెల్లు దివానుచుటు తిర్గి రు 1400 ల బాకీని ఈతేదివరకు రు 880 లు కట్టేట్టు తీర్మానించుకొన్నాడు. గత్యంతరం లేక కొవ్వూరు తాలూకా యిసకపల్లెలోని డెల్టా భూములు, కురుక్షేత్రం వంటివి అమ్ముకొని 7 తేది రు 880 లు చెల్లించాడు. రశీదులు పూర్తి ఫసలు క్రింద యిచ్చారు. సుబ్బరామయ్య ప్రభృతులు తహశీల్దారు ముందే పేచీపెట్టారు. అబ్బో! యీ సాహెబు మాత్రం సామాన్యుడా! ఇన్నికర్చులు భరించెనే నాలుగు రూపాయల కాడెందుకు లోభత్వం చూపడం సాహెబ్ పోయిన తర్వాత అంతా ఆలోచించారు తాలూకా ఆఫీసులో. రు 19/- లు ఖర్చులుబాపతు కట్టాలని తిరుగా నోటీసు యిచ్చారు. రేపో రెల్లుండో సాహెబు ముసుగు నెత్తిన బెట్టుకొని వస్తాడుగా మల్లాంజేవిడికి. తర్వాత వాస్తా పర్యవసానం.

—ఒకవిలేఖరి.

నెల్లూరుజిల్లా జ॥ రై॥ సంఘము

కార్యసంఘ సభ తే 17, 18 దులు.

ఈనెల తే 17 ది సాయంత్రం 4 గంటలకు నెల్లూరులో పై కార్య సంఘమువారు బ॥ వెంకటనారాయణ రెడ్డిగారి అధ్యక్షతక్రింద సమావేశమై కొన్ని ముఖ్య విషయములగూర్చి చర్చించి తిరుగా 18 తేదికి వాయిదా వేసుకొని తిరుగా ఈదినం సమావేశమై ఈ క్రింది తీర్మానముల గావించిరి.

(1) వెంకటగిరి ఎస్టేటు పరిస్థితులు నానాటవిషమించుచూ, పరిపాలన చక్కగాలేక నీటివసతులు దుస్థితినిబట్టి పోవుట వగైరా కారణములవల్ల రైతులు దినదినముహీనస్థితికి వస్తున్నారుగాన ప్రభుత్వమువారు వెంటనే జోక్యము పుచ్చుకొని ఐ. సి. యస్. ఉద్యోగిని సంపూర్ణాధికారములతో నియమించి పరిపాలనను సరిచేయుటద్వారా రైతుల దుస్థితిని తొలగింతురని ప్రభుత్వమువారిని ఈ సంఘమువారు కోరుచున్నారు.

(2) చిత్తూరు జిల్లాబోర్డు ఎలెక్షను విషయములో కాంగ్రెసు పార్టీకి సాయపడుటకు కొందరు వాలంటీర్ల పంపియు, ఇతర విధముగను చేతనైనంత సాయముచేయుట అవసరమని ఈ సంఘమువారు తీర్మానించుచు ఇందునుగూర్చి అవసరమగు ఏర్పాట్లుచేయుటకు ప్రెసిడెంటుగారికి సంపూర్ణాధికారమివ్వడమైనది.

(3) తక్కిన విషయములు వచ్చే సమావేశమునకు వాయిదా వేయుడమైనది.

బద్దెపూడి వెంకటనారాయణరెడ్డి,
ప్రెసిడెంటు.

వెండ్రికట్నాలు

మల్లాంగ్రామంలో

1

మల్లాంలో ఈనెల 16 తేది జరిగిన వివాహముల సందర్భమున ఈక్రింది కట్నముల మా పత్రికకు చదివించి మా కందజేసిరి.

తన అల్లుడు దువ్వూరు రామమూర్తి రెడ్డిగారి వివాహమున శ్రీయుతులు పాదర్తి రామా రాఘవరెడ్డిగారు చదివించినది. రు. 5—0—0.

రామమూర్తి రెడ్డిగారి యర్ధాంగి సౌ॥ రామనాధమ్మగారి పక్షమున ఆమె సోదరుడు పున్నేపల్లి వాస్తవ్యుడు శ్రీయుత పెద్దూరు గంగారామ్ రెడ్డిగారు చదివించినది రు. 5—0—0.

2

తన తమ్ముడు వెంకటసుబ్బారెడ్డిగారి వివాహ సందర్భమున శ్రీయుతులు చిల్లకూరు రాఘవరెడ్డిగారు చదివించినది రు 4—0—0.

వెంకటసుబ్బారెడ్డిగారి యర్ధాంగి సౌ॥ రంగమ్మగారి పక్షమున ఆమెతండ్రి చిలమత్తూరు వాస్తవ్యులు శ్రీయుతులు నల్లారెడ్డి రామిరెడ్డిగారు చదివించినది రు. 4—0—0.

పై రెండు వివాహముల సందర్భమున చదివించి మా కందజేసిన కట్నములు రు 18/ లు వందనములతో గ్రహించుకొంటిమి. దాతల ఉదారమునకు సదా కృతజ్ఞులము.

18—10—35. నెల్లూరు

మేనేజింగ్ ఎడిటర్,
జమీన్ రైతు పత్రిక.

అఖిలభారత కాంగ్రెసు వర్కింగు కమిటీ సమావేశము.

ఉద్యోగ స్వీకరణ నిర్ణయ సమయము రాలేదనుట.

16 వ తేది ఉదయము 8 గంటలకు కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గము పైలాపూరులో శ్రీ. కా. సాళేశ్వరరావు పంతులుగారి భవనము "శ్రీ కాగవందు సమావేశమాయెను. కార్యనిర్వాహకవర్గ సభ్యులు పదముగ్గురిలో పదునొక్క మాత్రమే సభకు వచ్చిరి. కాబు రాకే ద్రవ్యపాయుగా అధ్యక్షత వహించిరి.

హాజరైన సభ్యులు

శ్రీ కె. యఫ్. నారిమన్, గంగాధరరావు దేశపాండ్య, కైరాంఖాన్ దౌలత్ రామ్, డాక్టరు పట్టాభిసీతారామయ్య, ఆచార్య కృపలినీ, వల్లభాయిపటేలు, జమ్నాలాలు బజాజ్, శ్రీయుతి సరోజినీనాయుడు, సుశేంద్రమోహన్ మైత్రి గార్లు.

వీరు పదునొకుగాక పార్లమెంటరీబోర్డు అధ్యక్షులను భూలాభాయిదేశాయిగారు ప్రత్యేక ఆహ్వానముపై సభకు వచ్చిరి.

స్వదేశసంస్థాన ప్రజల విషయమును గురించి కార్యనిర్వాహకవర్గమువారు చర్చించిరి.

స్వదేశ సంస్థానములు

• స్వదేశ సంస్థానములందలి ప్రజల సహస్యతో కాంగ్రెసు వారు తీర్మానించి, స్వంతసమస్యగా పరిగణింపబడలేదని శ్రీ యూసఫ్ మెహరాలీగారు రూపొందించిన సవరణను గురువారము జరుగనున్న అఖిల భారత కాంగ్రెసు సంఘ సభ యందు కాంగ్రెసు కార్యనిర్వాహక సభ్యులు ఎదిరించెదరని తెలియుచున్నది.

ఈ విషయమై వర్కింగు కమిటీవారి తీర్మానమునుగూర్చి అధ్యక్షులు రాజేంద్రబాబుగారు అ. భా. కాం. సంఘ సభలయందు కార్యనిర్వాహక సంఘమువారి యుద్దేశములను విపులముగా తెలియపరచెదరు. స్వదేశసంస్థాన ప్రజల సమస్యలను పరిష్కరించుటపై ప్రత్యేకముగా ఉపసంఘమును ఏర్పరచు విషయములో చాల సాధక, బాధకములున్నందున ఆ సూచనను సంఘము వారాలోచించవచ్చిరి.

ఈ విషయమై వార్ధాలో జరిగిన వర్కింగు కమిటీ సమావేశమందు గావింపబడిన తీర్మానమును అఖిల భారత కాంగ్రెసు కమిటీవారు ఆమోదించవలయునని కోరుటకు తీర్మానించిరి.

మంత్రిపదవుల స్వీకరణ.

క్రొత్త రాజ్యాంగ విధానము దేశమున వెల కొనినపిమ్మట అసెంబ్లీకిని రాష్ట్రీయ శాసనసభలకును ఎన్నికలు జరుపబడును. అది జరుగుటకు వ్యవధి మిక్కిలి హెచ్చుగనున్నది. ఈలోగా రాజకీయముగా సెట్టిహార్పులు జరుగునో చెప్పవీలులేదుగాన కాంగ్రెసువారు మంత్రిపదవులను స్వీకరించుటకు సంబంధించిన ప్రశ్నను పరిష్కరించుటకు యుక్తకాల మింకను రాలేదు, దాని నిపుడు పరిష్కరించుట అసరుంజసము, అవాలో చిరము కాపున వార్ధాలో చేయబడిన తీర్మానమునే యీ సంఘమువారు స్థిరపరచుచున్నారు. దీనినిగూర్చి దేశమునందలి ప్రజలును నాయకులను చర్చించుచు కీ సంఘమువారి కట్టి ఆక్షేపణయును లేదనియును యీ సంఘమువారు భారత కాంగ్రెసు స్థాయిసంఘమువారికి తెలియుచేయుటకు నిశ్చయించిరి.

కాంగ్రెసు స్వర్ణోత్సవము.

కాంగ్రెసు సువర్ణోత్సవము సందర్భమున ఈక్రింది కార్యక్రమ మమలంబింపదగినదిగా వర్కింగు కమిటీవారు ప్రకటించిరి:—

సూర్యోదయమునకు ముండే ప్రభాత భేరీ ప్రారంభము కావలెను. ఉ॥ 8-30 గం॥ ల కు జాతీయ ధ్వజారోహణము, పతాకవందనము, మధ్యాహ్నమునుండి ఉత్సాహంపులు కావించి, సాయంకాలము బహిరంగసభలు జరుపవలెను

ఆ దినమంతయు కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమ విధానమును వ్యక్తముచేయు జాతీయ సేవకై వినియోగింపవలెను.

చిన్న, చిన్న జాతీయ పతాకములను ఆదినమున అమ్మవలెను. రాత్రి దీపములను వెలిగించి, భవనములను వీధుల నలంకరింపవలెను.

అయా ప్రదేశములలో సౌకర్యములనుబట్టియు, ఈ వేడుకలను జరుపు నిర్వాహకుల అభీష్టమునుబట్టియు ఈక్రింది సూచించబోవు సూచనలలో వేనిసైనను అనుసరింపవచ్చును.

క్రీడలు:—ఖస్తీ, తదితరములైన దేశీయక్రీడలు ఆటలు, వ్యాయామములు.

మేళ, ఖద్దరు ప్రదర్శనములు, స్వదేశీ వస్తు ప్రదర్శనములు, బొంబాయి కాంగ్రెసు తీర్మానము ననుసరించి గ్రామపరిశ్రమల ప్రదర్శనములు కవి సమ్మేళనములు, సంగీత శ్రవణము, కరపత్రములు, పుస్తకముల ద్వారా కాంగ్రెసు ప్రచారము, కాంగ్రెసుచరిత్ర, మొదలైనవి.

కాంగ్రెసు చరిత్ర.

కాంగ్రెసు స్వర్ణోత్సవము సందర్భమున 5 దినంబులలో ప్రకటించుటకు డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు వ్రాసిన కాంగ్రెసు చరిత్రను ముద్రించి ప్రకటించుటకు రు 6000 లు శాంక్షను చేయబడెను. కాంగ్రెసు చరిత్ర ఒకప్రతికి వెల 2 రూపాయలుగా నిర్ణయింపబడెను.

కడపటి వార్తలు.

అబిసీనియా సైనిక సన్నాహము.

అడిస్ అబాబనగరమున వెంపల లక్షమంది అబిసీనియా సైనికులు గుమిగూడియున్నారు వీరితోపాటు సైనికుల స్త్రీలు, బిడ్డలు, సేవకులు గుడారములందు విడిసియున్నారు. 50 వేలమంది సైనికులను ప్రత్యేకించి ఉత్తర దక్షిణ యుద్ధరంగములకు పంపెదరని తెలియుచున్నది. రాజధాన మును సంరక్షించుచున్న 5 వేలమంది సైనికులు మాత్ర యుద్ధరంగమునకు పంపబడెదరని తెలియుచున్నది.

* * *

శ్రీ రాజేంద్రబాబును దర్శించుట.

నెల్లూరుజిల్లా బ్రూల్లపాలెం గ్రామకాపురస్థులు జి. వెంకటసుబ్బయ్య అను ఉప్పుచేనుకొని జీవించు మనిని మద్రాసులో రాజేంద్ర ప్రసాదుగారితో ఉప్పు చేసుకొనువారి యిబ్బందులు గురించియు, గాంధీ యిర్విన్ ఫాక్టు ప్రకారము ఉప్పు చేసుకొనుచున్న 6 గురు పురుషులను గవర్నమెంటువారు అనుమానముగ అరెస్టు చేసిరని తెలిపెను. రాజేంద్ర ప్రసాదుగారు వివరములన్ని టెక్కో సహా వ్రాతమూలకముగ వాల్మ్యాలమును నెల్లూరుజిల్లా కాంగ్రెసు కమిటిద్వారా పంపవలసినదనియు, గాంధిగారికి వ్రాసి యింకను యితర విధమున చేయగలదందియు చేసెదనని నెప.

* * *

కర్నూలుజిల్లా బోర్డు ఎన్నికలు

12 మంది కాంగ్రెసు అభ్యర్థులు పోటీలేక ఎన్నుకొనబడిరి.

కనకమ్మగారికి సానుతాపము.

(శ్రీపాణిగ్రాహి కనకమ్మగారి కుమార్తె మరుపూరు వెంకటసుబ్బమ్మగారి మరణవార్తవిని శ్రీరాయప్రోలు సుబ్బారావుగారు పంపిన సానుతాపోచనము)

ఏ యుపచారసూక్తుల శమించును తావక హృత్పుటాగ్నిఁ అ
మ్మాయికి నిండిపోయె శతమానము ఇప్పటికే సహోదరీ
శ్రీయెడవాసినన్ స్వసుఖ రేఖఁ సురింగిన నాత్మలక్ష్యమున్
బాయ విశేట్లు పట్టుకొని ప్రాకెదొ చిట్లిన జీవసూత్రమున్

ఇట్లు
సోదరుడు,
రాయప్రోలు సుబ్బారావు.

గుంటూరు మండల గ్రంథాలయ దశమ మహాసభ.

ఈ అక్టోబరు నెల 20 వ తేది ఆదివారము ఉదయం 11 గంటలకు రేపల్లెలో గుంటూరు మండల గ్రంథాలయ దశమ మహాసభ జరుగును. గుంటూరు మున్సిపల్ చేర్మెనుగారగు శ్రీయుత నడింపల్లి వెంకట లక్ష్మినరసింహారావు పంతులుగారు అధ్యక్షత వహించెదరు. సుబోధిని పత్రికా సంపాదకులు శ్రీమంత మన్నేపల్లి రామకృష్ణారావు పంతులుగారు మహాసభను ప్రారంభించెదరు. ఈ సభలోపూడా జరుగు ప్రదర్శనమును లెజిస్లేటివ్ అసెంబ్లీ సభ్యులు శ్రీయుత కొండా వెంకటప్పయ్యగారు ప్రారంభించెదరు. ఈ సభలో ప్రసంగించుటకు ఆహ్వానింపబడిన ప్రముఖులు శ్రీయుత కొండా వెంకటప్పయ్యగారు, శ్రీయుత కొండా వెంకట రంగారెడ్డి

ఓటర్ల అర్హతలు.

1935 వ సంవత్సరములో నూతన సంస్కరణలనుసరించి రాష్ట్రీ శాసనసభల యెన్నికలు జరుగును. మనరాష్ట్రీయమునకు రెండు సభలు వుండును. అందు అసెంబ్లీ అనుపేర రెండువందల పదిహేనుమంది సభ్యులుగల సభఒకటి దీనికే లోయర్-ఛేంబర్ అనికూడా అందురు యీ 215 మంది సభ్యులు యెన్నికలద్వారానే యెన్నుకొనబడుదురు. మున్సిపలుకూడా వీరినుండియే నియమింపబడుదురు. మరియొకటి కౌన్సిల్ అందురు. దీనికే అప్పర్ ఛేంబర్ అనికూడా పిలుతురు. దీని సభ్యులు 56 మంది. వీరిలో పదిమంది గవర్నమెంటు అధికారులు. వారిచే నియమింపబడినవారు.

యీ రెండు సభలకును వోటర్ల పట్టీలు తయారు చేయుచున్నారు. ఓటర్ల అర్హతలను పట్టీలను తయారుచేయువారి విధులను సక్రమముగా గమనించి చేర్పించగోరుచున్నాము. ఓటర్ల అర్హతలు వగైరాలు గవర్నమెంటువారు ప్రకటించిన నియమములు విపులముగా అర్థమగుటకుగాను మన స్థానిక విషయములకు సంబంధించినవి మాత్రము ఇందు సమోదుపరచుచున్నాము.

సర్కారువారు సమోదుపరచిన పట్టీల తయారుచేయువారు గమనించవలసినట్లు యిచ్చిన సలహాలలో యీ దిగువవానిని జ్ఞప్తియందు వుంచుకొనగోరెదను. పన్ను విధింపబడిన, లేదా పన్నులను చెల్లించతగియుండు యావన్మంది మనుష్యులను, పట్టీలో చేర్చవచ్చును. ఇన్‌కమ్‌టాక్సు డిపార్టుమెంటునుండి ఆదాయపుపన్ను విధింపబడిన మనుష్యుల పట్టీలను తెప్పింప నవసరములేదు. పట్టీలను తయారుచేయు సిబ్బందికి స్థానికముగాచేయు విచారణవలనగాని, స్వయముగా తెలిసియుండుటనుబట్టి గాని సాధ్యమైన సమాచార విషయమునుబట్టి పట్టీలలో నమోదులు చేయబడవలెను. ఎన్నికదారుల పట్టీలోచేర్చుటకు యెట్టి దరఖాస్తునుగాని పంపుటకును నిర్బంధపరచకూడదు. పట్టీలను తయారుచేయు సిబ్బందికి స్వయముగా తెలిసియుండుటవలన లేదా, వారిచే స్థానికముగా విచారణచేసిన దానిలోతెలిసిన సమాచారమువలన అవసరమైన అర్హతలను కలిగియుండునట్లు కనబడు మనుష్యుల పేర్లను పట్టీలలో నమోదుచేయబడవలెను.

లెజిస్లేటివ్ అసెంబ్లీకైన విద్యాసంబంధమైన అర్హత విషయములో యీక్రిందక్రింద అర్హతకలిగియున్న యెన్నికదారులను ఎట్టిసర్టిఫికేట్లనుగాని, దరఖాస్తులనుగాని, పంపవలెననికోరకూడదు; కాని, పట్టీలను తయారుచేయు సిబ్బందికి స్వయముగాగాని వారిచే స్థానికముగా చేయబడిన విచారణల ఫలితముగాగాని చదువుకొన్నవారుగా కనపడు యావన్మంది పేర్లను పట్టికలో నమోదు చేయవలెను. ఈఅర్హతవిషయములో పెద్దూర్లలో చేర్చబడినజాగులలో లమందికి విద్యాసంబంధమైనదితప్ప ఎట్టి అర్హతనుగాని కలిగియుండకుండ పోవుటనుబట్టి, ముఖ్యముగా అట్టిజాగులకు చెందినస్త్రీల, మనుష్యులవిషయములో గ్రామోద్యోగస్థులను మునిసిపల్ సిబ్బందియును జాగ్రత్తగా విచారణలను చేయవలెను. ఒక్కవిద్యాసంబంధమయిన అర్హ [illegible] మాత్రమే వోటునిచ్చు అధి [illegible] మనుష్యులసంఖ్యను [illegible] ముఖ్యము.

[స్త్రీలు అసెంబ్లీకి వోటర్లుగా యేర్పడగలవారుండ వలెను]

ఎ-1. పోటాదారుబండి పన్ను కట్టినవారు, వృత్తిపన్ను, ఆస్తిపన్ను, యింటిపన్ను, యెంతయైనా చెల్లించిన ప్రతి పురుషుడును (ఇండులోకల్ బోర్డుయాక్టు ప్రకారం యింటిపన్ను ఆయినాసరే)

ఎ-2. ఆస్తిపన్ను, వృత్తిపన్ను, లేదుగాగాని రెండుకలిపిగాని మూడురూపాయలకు తక్కువగాని మొత్తముచెల్లించువాని భార్య.

బి-1. యింటిపన్ను చెల్లింపబడుచున్నయింటిలో ఒకేకాపురముచేయుచున్న వారిలో పెద్దయు

బి-2. సంవత్సరమునకు ఆరువది రూపాయలకు తక్కువగాని యింటిపన్ను కట్టబడుచున్న యింటిలో కాపురమువున్న వానిభార్య

సి-1. ఆదాయపుపన్ను కంపెనీలమీదపన్ను (యెంతఆయినా) చెల్లించు ప్రతిపురుషుడు.

సి. 2 వానిభార్య.

డి. రిజిష్టరు చేయబడిన భూస్వామి, ఇనాందారు, పట్టాదారు లేదా హక్కు అనుభవంగల ప్రతిరైతు (శిస్తు యెంతయైనా)

డి. 2 పదిరూపాయలకు తక్కువగాని శిస్తుగల పట్టాదారు, ఇనాందారులయొక్క భార్య.

ఇ. గ్రౌండు రెంటు చెల్లించు ప్రతివాడు.

యఫ్. పట్టణములో నూరురూపాయలు బాడుగవచ్చు యిల్లుగలిగి యున్నవారు. గ్రామములో యాభైరూపాయలు మక్తా చెల్లించు పొలము, కవులుదారుగా (రిజిష్టరు అక్కరలేదు) వున్నవారు.

యఫ్ 2 పదిరూపాయలకు తక్కువగాని శిస్తుచెల్లించు భూమిని రిజిష్టరు కవులుదారుని భార్య.

జి. భూస్వాముల (స్త్రోత్రియం దారులు ఉమ్మడిగా యినాం, కలిగియున్నయెడల అగ్రిమము శిస్తు వెయ్యిరూపాయలు అంతకు ఎక్కువ శిస్తు కలిగియున్న యడల రిజిష్టరు కాబడిన వుమ్మడి కామందులలో ప్రతి ఆయిదువందల రూపాయల శిస్తుకు ఒకరు చొప్పున.

జి 2 పదిరూపాయలకు తక్కువగాని శిస్తు చెల్లించు భూస్వామిభార్య.

హెచ్. మైనరు యినాం, రైతువారీ పట్టా యెస్టేటు పట్టా, వుమ్మడికామందులు సంవత్సరవారి శిస్తు నూరు రూపాయలు అంతకు యెక్కువగా యుండు నప్పుడు, ప్రతి పూర్తి యేబదిరూపాయలకు ఒక రిజిష్టరు కాబడిన ఒకవుమ్మడి దారుచొప్పున.

హెచ్. 2 పదిరూపాయలకు తక్కువగాని శిస్తు చెల్లించు లేక భూస్వాముల క్రింద రైతుల లేక పాయికారి రైతులభార్యలు.

ఐ. ఎ. బి. సి. డి. ఇ యఫ్. అర్హతగలవాడు మైనరు అయ్యి యడ వానిపోషణకర్త.

కె. ఏభాషలోనైనా చదువ వ్రాయ కలిగియున్న ప్రతి స్త్రీ పురుషుడు

కె. సిపాయిలలోనుండు రిటైరు కాబడిన పించను యివ్వబడిన, విడుదల చేయబడిన సిపాయిగా నుండు ప్రతి పురుషుడును.

కె. 2 వారి భార్య సిపాయిలో పించను తీసుకొనువాని తల్లి.

వెంకటగిరి దివాను యోగ్యతలు.

(ఒకవిలేఖరి.)

ఇటీవల అనేకమంది దివానులువచ్చి మెరపు దీగలవలె వెళ్ళిపోయిరి. దీనికి కారణం వారికి వెంకటగిరి దివానుగిరికి వుండవలసిన అర్హతలు లేకపోవడమేనని నానమ్మకం ఇప్పుడు దివానుగిరి ఖాళీగావున్నది. క్రింది అర్హతలు, సామర్థ్యముగలవారు ఆశిస్తే యెంతకాలం నెమ్మదిగా కాలంగడుపగలరు.

1. రెండవ శ్రీవారుగారు డబ్బుఅడిగితే నిరాకరించకూడదు.

2. ఎస్టేటువారికిపైకం అవసరమైనపుడంతా కలెక్షన్ చేసి అందిస్తుండవలెను.

3. ఎన్నికలలోఓట్లు సంపాదించవలెను.

4. కాన్‌పన్నుకు తిలోదక మివ్వవలెను.

5. ఎస్టేటువారు చలపాదికపంలో బాధలు పెట్టుచుండే రైతులకు, గ్రామాలకు సౌకర్యం కలుగజేయ తలపెట్టకూడదు.

6. నగరిపిల్లకాయల ఆశించి వుండవలెను.

7. చెరువులకి పేరుమాట తలపెట్టకూడదు.

8 ఆదాయానికి మించినఖర్చు చేస్తుంటే ప్రశ్నించకూడదు.

(సశేషం.)

మేనకూరు కాల్వ

20 తేదికి నీళ్లువదలుతారట.

మేనకూరుకాల్వ 22 వేల ఎస్టిమేటుతో త్రవ్వటయు, చివరన ఏటినీరు కాల్వకు ఎక్కక కాల్వ మిట్టయి చేతగాని లెవలు తీసిన దొరల పుణ్యమా అంటు గత ఫసలీ పైర్లన్నియు భూజ్యంగా ఎండిపోవుటయు మాపాఠకులు వినియేయున్నారు. పాత కంట్రాక్టరుల డబ్బు ఈ అయిదారు వత్సరాలుగా యిస్తూనే ఉన్నారు.

ఈసంవత్సరం తిరుగా రు 7000 లకు యితరులకు కంట్రాక్టుఇచ్చి కొరవపని పూర్తిచేయించినారు అక్టోబరునెల 20 తేదినాడు కాల్వకు నీళ్లువదలుతారట. ఈమాటు ఎట్లుందో రైతుల అదృష్టంమాద్దాం!

—మేనకూరువాసి.

కలకత్తాలో విశ్వామిత్ర పత్రికవారు ధరావతును చెల్లించవలెనని గతవారము ప్రెసు ఎమర్జన్సీచట్టముక్రింద ప్రధాన రాజధాని మేజిస్ట్రేటు ఉత్తరువు చేసినందున (30—9—35) వారు ఆమేజిస్ట్రేటు కోర్టులో 6000 ను చెల్లించి క్రొత్త డిక్లరేషన్ దాఖలు చేసిరి

చల్లిసంహారిణి

చల్లులు, కీళ్లనొప్పులు, గనేరియా భగందరములు (లాటీలు,) సుఖవ్యాధులు తప్పక గుణమిచ్చును. ఇంజక్షన్ అనవసరము.

40 రోజుల మందు రు 5—0—0

20 రోజుల మందు రు 3—0—0

టి. వేణుగోపాలయ్య,

నెల్లూరు ఏజెంటు:—

టి. నారాయణరావు,

ట్రంకురోడ్డు నెల్లూరు.

ప్రశంస

ఇదివరలో తమ కౌండిన్య సుఖవిరేచన తైలం మాకు2 సీసాలు పంపియుంటిరి. అవిచాల బాగుగా పనిచేసినవి. కనుక యీజాబుచూచిన వెంటనే 12 సీసాలు పోస్టుద్వారా పంప వేడెదను.

వడ్డిపాటి హనుమయ్య,

20 మోతాదులుగల సీసా 1 కి వెల 4 అణాలు

తపాల ఖర్చులు ప్రత్యేకము.

కౌండిన్య డిపో,

భరద్వాజనిలయం, కృష్ణాపురం

కోడంబాకంపోస్టు, మద్రాసు.

"ప్రకటన"

నెల్లూరు పర్మనెంటు ఫండు (లిమిటెడ్) నెల్లూరు

1 సంవత్సరం పర్మనెంటు డిపాజిట్లమీద రు 100 కు సం॥ 1 కి రు 3-8-0 లు

2 సంవత్సరముల పర్మనెంటు డిపాజిట్లమీద రు 100 కు సం॥ 1-కి రు 4-0-0

3 సంవత్సరముల పర్మనెంటు డిపాజిట్లమీద రు 100 కు సం॥ 1 కి రు 4-4-0.

4 సంవత్సరముల పర్మనెంటు డిపాజిట్లమీద రు 100 కు సం॥ 1 కి రు 4-8-0.

5 సంవత్సరముల అందుకు పైబడిన డిపాజిట్లమీద రు 100 కు సం॥ 1-కి రు 4-12-0

ఎ. ఆదిశేషయ్య,

సెక్రటరీ.

నెల్లూరుజిల్లా కోఆపరేటివ్ బ్యాంకింగు యూనియన్‌వారి ప్రకటన.

ఫిక్సెడ్ డిపాజిటు తీసుకొనెదము. సంవత్సరమునకు 100-కి రు 3 లు వడ్డీ ప్రకృతము వక సంవత్సరపు డిపాజిట్లకే గైకొనెదము. ఇతరవివరములు మాయొద్ద కనుగొనవచ్చును.

కోఆపరేటివ్ బ్యాంకి కార్యాలయము, ట్రంకు రోడ్డు, నెల్లూరు. 28—6—35

కె. కృష్ణారావు, కార్యదర్శి.

లకోటా ప్రశ్నలు.

ప్రత్యక్ష నిదర్శనం.

మీ సీల్డ కవరులోని అయిదు ప్రశ్నలకు ఫలితములు దేవీ మహిమచే వ్రాసి సీల్డకవరు సహా పంపుటకు రు 1—5—0. సం॥ ఫలితం నెలలవారీ రు1-8-0. గ్రహపీడా నివారణయంత్రం రు 3-5-0

శ్రీ సరస్వతీ జోతిషాలయం.

జేమాని సో మశేఖరశర్మ దేవాలయంవీధి,

కాకినాడ

మనలోమాటలు.

(నిర్మొగమాటి.)

బొబ్బిలిరాజాగారు రీసెటిల్‌మెంటు అన్యాయాన్ని తానుపూనుకుంటే తప్పించగలడనియు, తమమంత్రివర్గపు రాజీనామాను శ్రీ గవర్నరుగారి చేతికందిచ్చిన అప్పుడైనా గడబిడజెంది శ్రీగవర్నరుగారు రీసెటిల్‌మెంటును తీసివేయడానికి పూనుకొనునని కొందరంటారు. యీజమీందారుల అయువుపట్టు ప్రభుత్వము వారిచేతిలో నున్నదని, నిరోధించడానికి వీరికి గుండెచాలదని వీరికి తెలియదు కాబోలు.

* * *

బాబూరాజేంద్ర ప్రసాదుగారు మద్రాసుకు రాజకీయపనిమీద వస్తున్నారు కాబట్టి కార్పొరేషన్ వారు సన్మానపత్రం యివ్వకూడదని రామస్వామి మొదలియారుగారన్నారు. జస్టీసుమంత్రులు మొన్నగుంటూరుకు వచ్చింది, విశాఖపట్నం వగైరాచోట్లకు వెళ్ళింది పార్టీపనిమీదనా లేక ప్రభుత్వపనిమీదనా? ఈసమయంలో మంత్రులకు సన్మానపత్రములు స్థానికసంస్థలు సమర్పించడం, వారు స్వీకరించడానికి రామస్వామి మొదలియారుగారు ఏమంటారు?

* * *

రా॥సా॥అబ్బాయినాయుడుగారు ఎం. ఏ. కూడా గుంటూరుకు జస్టీసు సభకు వెళ్లి "ఉడతకు ఉడతాభక్తి" యన్నట్లు రాజులు వేలువేలు పార్టీ ఫండుకు సమర్పించుకుంటే, తాను రు 116 లు ముట్టచెప్పినాడట. వీరు నెల్లూరు జస్టీసుపార్టీ ప్రతినిధిగా వెళ్లాడు. ఈయనకు జిల్లాలో ఎంతబలంవుండేది గత భారత శాసనసభా ఎన్నికల్లో తేలిపోయింది. తాను నెల్లూరులోనేయుండి, తన స్వంత తాలూకాయైన కందుకూరు తాలూకాలో కాంగ్రెసు అభ్యర్థికి 600 పైనవస్తే కొసరాజు రామయ్య చౌదరిగార్కి 200 వందలఓట్లు దాకా సంపాదించినాడు.

* * *

గుంటూరులో సమావేశమైన జస్టీసు ప్రముఖులు ఆంధ్రరాష్ట్రంలో అన్నిజిల్లాలనుండి వచ్చారన్నారు. వీరిని ఆయా జిల్లాలతరపున ఎవరు పంపారు? జిల్లా సంఘాలు ఏమైనావుండి ఎన్నుకోని పంపినవా? 15 సం॥రాలు జస్టీసుపార్టీ ఆయుస్సుకలిగివున్నా, జిల్లాసంఘాలు, ఎన్నికలు అన్నమాట లేనేలేదు. జమీందారులు, వారి అడుగులకు మడుగత్తే వారు శాసనసభలకు నిలవాలని ఆశపడే వారు చేరడం, తమ ఎన్నికల ప్రభావం మాట్లాడుకోవడం తప్ప యీజస్టీసు మీటింగుల్లో ఏమీలేదు. జిల్లాప్రతినిధుల మని వీరు సమావేశంకావడం అనమానకరం. వ్యక్తిత్వంగా సమావేశమాత్రాన్నా మని వుంటే ఒప్పియుండేది.

* * *

గుంటూరు మీటింగులో వెంకటగిరి కుమారరాజాగారు మాట్లాడుచు తానుతప్ప తోడి రాజులు, జస్టీసుపార్టీ సమావేశము జరుపుచున్నామనియు, అది జమీందారుల సమావేశంకాదని చెప్పి, సభ్యుల్లో సంశయం తీర్చి ప్రసంగించారట. ఎందుకీ అనుమానం యీయనకు? ఈయన ఎంత చెప్పుకున్నా ఆ మీటింగు జమీందారుల మీటింగు కాదనగలరా?

* * *

ఫలం లభించినా, లభించకపోయినా కోరిక అయినా గొప్పగా కోరుకోమన్నారు పెద్దలు. పార్టీ ఫండుకు కోటి రూపాయలు జస్టీసు పార్టీవారు సమకూర్చాలన్నారు. గాంధిగారు కోటి రూపాయలు వసూలుచేశాడు కాబట్టి కాంగ్రెసుతో సమానమైనది జస్టీసుపార్టీయని అనిపించాలని కాబోలు వీరివుద్దేశం వేస్ కట్టను అనుసరించి, అనుదినం తంతెల మూలంగా డబ్బు తెప్పించుకొనే జమీందార్లాయీ కోటి రూపాయలు వసూలు చేసేది.

* * *

జస్టీసు ప్రచారానికి రు 50 లు వేతనం మీద ప్రచారకులను నియమిస్తారట. పోనీ పాపం కొంతవరకు నిరుద్యోగులకు ఎలక్షను వరకైనా వుద్యోగం లభిస్తుంది.

* * *

వెంకటగిరి కుమారరాజాగారు జస్టీసు పార్టీ ఫండుకు రు 15,000 లు చందా వేశాడన్న వార్త తన ఎస్టేటు రైతులు వినేటప్పటికి హడలిపోతున్నారు. 365 రోజులు కలెక్షన్ జరుగుతూనేవుండియిప్పుడు. మద్రాసు శాసనసభలో బిల్లు నొకదానిని తెచ్చి రాత్రిళ్లు తగ్గించి, పగలు హెచ్చించుతారేమో వసూళ్లు చురుకుగా, జాస్తిగా జరగడానికి అని భయపడుచున్నారు.

రష్యాలో విద్యావిజృంభణ.

రష్యా దేశమందు 1913 సం॥లో 100-కి 33 మందికి చదువను జ్ఞానము తెలిసియుండెను. 1932 సం॥లో 100-కి 90 మందికి చదువనువాయను తెలుసును. రష్యాదేశం వాయువివానపరిశ్రమయందేమి మరియే యితర విషయములందేమి అమితవేగముగ విజృంభించుచున్నది.

జపానుకు - యిండియాకు తేడా చూచారా?

64000 — 7488

ఇండియాలో మంత్రులకు సంవత్సరానికి రు 64,000 లు జీతం. అంటే నెల 1-కి 5 వేల చిల్లర. జపానుదేశంలో మునుపు 1000 ఎన్నులు జీతం యిస్తూవుండేవారట. క్రొత్త స్కేలు ప్రకారం 800 ఎన్నులకు తగ్గించారట.. సెప్టంబరు 17 తేదినాడు 100 ఎన్నుల నిలువ రు 78 లు వుండింది. దీనిప్రకారంచూస్తే 800 ఎన్నులు రు 624 లకు సమానం. జపానులో మంత్రుల జీతం నెల 1-కి రు 624 లు లేక సంవత్సరానికి రు 7488. ఇండియాలో జీతం దీనికన్న 8 వంతులకు పైగా వున్నది. రైతులవద్ద నుండి వసూలయ్యే ధనం యీవిధంగా ప్రవాహంలో కొట్టుకో పోతూవుంటే, జపానుదేశంలోవలె ప్రజాభివృద్ధి పనులు, పరిశ్రమల వ్యాపకం, దేశసౌభాగ్యం, ఆర్థికసౌష్టవం, ఇండియాకు కూడా కలగమంటే ఎలా కలుగుతుంది.

ఆంధ్రదేశమందు నాడీపరీక్షయందు ప్రఖ్యాతియు, స్వర్ణపతక బహుమానములను బడసిన

డాక్టర్. సి. ఎ. కె. చార్యగారి



ధాతుబల:—ఇంద్రియ పటుత్వమును, మంచి ఉత్సాహాళ్తని కలిగించును.
6 డోస్సుల సీసా రు 1—8—0.

తాపగళ:— సర్వ జ్వరములను త్వరలో తగ్గించుటయందు అమూల్యమైనది.
(రిజిస్టర్డు) 80 మాత్రలసీసా రు 1—4—0.

కేశాల గజకేసరి:—దీర్ఘములగు కడుపునొప్పులను వ్యాధులచే కృశించువారలకు త్వరలో ఆరోగ్యమును చేకూర్చునది.
80 మాత్రల సీసా రు 2—12—0.

ది. తిరుమల ఆయుర్వేదిక్ ఫార్మసి,
చిలకపాడు, మచ్చలూరుపోస్టు, గుంటూరుజిల్లా.

ది స్టార్ ఆఫ్ ఇండియా

ఇండస్ట్రియల్ అండ్ జనరల్ అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడు

8, శంబుదాసువీధి, మద్రాసు

అభివృద్ధి

చేరినవ్యాపారము	రు.	27,00,000
పూర్తిచేసిన వ్యాపారము ...	,,	20,00,000
దాదాపు ఆస్తులు ...	,,	2,00:000
గవర్నమెంటు హామీలపెట్టుబడి	,,	95,000
చెల్లించిన క్లయములు (ఇండస్ట్రియల్ స్కీములు.	,,	2,50,000

"కంపెనీ నిర్వహణ చాకచక్యమునకు కంపెనీ వారిని ప్రశంసింపక తప్పదు. ప్రస్తుతపు పాలసీదారులు రాబోవు పాలసీదారులు కంపెనీ పరిస్థితులకు గర్వించవలసిన అవకాశము కలదు"
అని ఆక్చ్యూయరీ కె. బి. మాధవగారు ప్రశంసించియున్నారు.

ధారాళమైన కమీషను చేతమునపై పలుకుబడిగల ఏజంట్లు కావలెను.

యమ్. యస్. ఆర్. ఎ. గుప్త,
మేనేజింగు ఏజంటు

ఇండియా దేశపు పబ్లిక్ ఋణ వివరాలు

డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు హిందూ దేశమునకుండు ఋణమును గురించి క్రింది వివరములు తెల్పుచున్నారు.

ఈస్టు ఇండియా కంపెనీ వారినుండి ఇండియా మ్రిటిషు ("రాణి") 1858 సంవత్సరములో స్వాధీనము చేసుకొనినది. ఈస్టు ఇండియా కంపెనీవారు తమ 2 కోట్ల మూలధనము పెట్టుబడిని క్రమ క్రమముగ 6 కోట్లకు వృద్ధిచేసుకొనియుండెను. చివరకు కంపెనీ సొత్తిచేసి రాణిగారు స్వాధీనము చేసుకొనే సమయమునకు ఈ 6 కోట్ల రూపాయలకు బదులు 12 కోట్ల రూపాయలు ఇచ్చునట్లు ఏర్పాటు చేసుకొనబడ్డది. మఱియు కంపెనీయొక్క లాభములు పొందటలో అనగా 1888 వరకు నాటికి 6 శాతప్రకారమే తీసుకొనుచుండెడిది. 1888 పొందలుకొని 1874 వరకు నాటికి 10 శాతప్రకారము పుచ్చుకొనుటకు తీర్మానించుకొనిరి. ఈ కారణములన్నిటిని బట్టి 1857 సంవత్సరము వరకు 87 కోట్ల రూపాయల ఋణముండెను. 1857 వ సంవత్సరము వరకు జరిగిన కొన్ని యుద్ధములకు కూడ కొంత ఋణము అయినది. కోట్లు 87

ఆయుద్ధములలో మొదటి ఆఫ్‌గన్

యుద్ధమునకు	15	,,
రెండు బర్మా యుద్ధములకు	14	,, 35
చీనా పరిషియా యుద్ధములకు	6	,,
మొత్తము రు.	35	

ఇదియు గాక 1857 సంవత్సరములో తిరుగుబాటు సమసిచేయుటకు 40 ,, 40

మొత్తము 112

1857 సంవత్సరము మొదలుకొని 1914 వరకు అబిసీనియాలోను, ఛారాక్ లోను, రెండవ ఆఫ్‌గన్ యుద్ధము కొరకు ఈజిప్టులోను, సరిహద్దు ప్రాంతములలోను సూడాన్ దేశములోను, బర్మాలోను, నుఆకేములోను జరిగిన యుద్ధములకు కోట్లు 87½

1914 మొదలుకొని 1918 వరకు జరిగిన ఐరోపా మహాయుద్ధమునకు 889 ,,

పరిపాలనలోని లోటుబలన కలిగినటు వంటి నష్టము 98 ,,

ఇండియా ఆఫీసు ఖర్చులు 1 ,,

వీడెనుయొక్క పరిపాలన కొరకు ½ ,,

చీనాలో కాన్సులం ఏర్పాటు చేసినందుకు 1 ,,

జాన్‌బారు, మార్‌షిన్‌లకు కలిగితీగ సాండ్ 10 వేల పౌనుల చొ॥ కొన్ని సంవత్సరములు ఘుమారు 1 ,,

"రెడ్ సీ" యను ఎర్రసముద్రమునందు 1858 సంవత్సరములో కెలిగ్రాఫ్ వేయుటకు 1 కోటి

ఇందలి ఫలితములను విచారింతము. ఈ కెలిగ్రాఫ్ మొదటిరోజునాడే చెడిపోయినది. అందువలన 1861 సంవత్సరములోని యుద్ధప్రకారము ఇండియా చేయునటువంటి గ్యారంటీ తీరునని చెప్తేనే, ఇయ్యవలసిన గ్యారంటీ కాదని నిర్ణయించిరి. కనుక ఇండియా సంవత్సరమునకు 18 వేల పౌనుల చొ॥ 46 సంవత్సరములు ఇయ్యవలసి వచ్చినది. ఈ ప్రకారము 1908 వరకైన

హైకోర్టు తీర్పు

దగా అన్యాక్రాంతములు

ఆస్తిఅన్యాక్రాంతపు చట్టములో (Transfer of poperty Act sec 53) సెక్షను 53 ప్రకారము, బాకీదారుల బాకీలను యిచ్చుటకు ఆలస్యము చేయుటకు గాని (delay) అసలు యివ్వకుండుటకు గాని (defeat) స్థిరాస్తిని అన్యాక్రాంతము చేసినయెడల, అటుల ఆలస్యము కాబడిన, అసలు యివ్వకుండా వున్న బాకీదారులు ఆ అన్యాక్రాంతము చెల్లదని చెప్పవచ్చును. అనగా అటువంటి అన్యాక్రాంతములు చట్ట విరుద్ధము కావు. కాని బాకీదారులు చర్యతీసుకొనవచ్చును. (Not void but void abb) ఈ సూత్రమునకు కొన్ని మరతులు వున్నవి. సదుద్దేశ్యముతో, సరిఅయిన ప్రతిఫలమునకు స్థిరాస్తికొన్నవారి హక్కులు ఈ సెక్షను ప్రకారము భంగపడవు. ఈ సెక్షను అసలులో వున్న యిన్‌సాల్వెంసీ చట్టమునకు అటంకము రాదు. అన్యాక్రాంతములు రద్దుచేయుటకు వేసిబాకీదారులలో, డిక్రీఅయినను, అమలు జరుపకున్నను దావావేయవచ్చును. వారు బాకీదారులు గావించవచ్చును. ఈ సెక్షనుక్రింద దావాలన్నియును, అందరు బాకీదారుల తరపున తీర్పక చేయవలయును. (Shall be instituted)

బాకీదారుని మోసపుచ్చవలెనని దురుద్దేశ్యముతో, ప్రతిఫలము లేని అన్యాక్రాంతముచేసేయెడల, అటుల మోసగింపబడిన బాకీదారుడు ఆ అన్యాక్రాంతము రద్దుకొరకును దావావేయవచ్చును. తరువాత ప్రతిఫలమునకు అన్యాక్రాంతముచేసినంత మాత్రమున, యిదివరకు చేసిన అన్యాక్రాంతము, బాకీదారులను మోసపుచ్చవలెనని దురుద్దేశ్యముతో చేసినటుల ఎంచబడును.

ఈ సెక్షను బాకీదారులయొక్క హక్కులను పరిష్కారము చేయుటకుగాను, అని కాపాడుటకుగాను వారి బాకీలను ఎగకొట్టు దురుద్దేశ్యముతో అన్యాక్రాంతము చేసినయెడల అవి రద్దుపరచమని కోరుటకు బాకీదారులకు హక్కు కలదు. అస్తి అన్యాక్రాంతపు చట్టము అమలులోనుండని ప్రదేశములలోకూడ, ఈ సెక్షను ప్రకారము చర్య తీసుకొనుటకు వీలుండును. పంజాబుదేశమునకు కర్తించును. వీలనవగా, ఈమాత్రము బాకీదారుల హక్కులను భద్రపరచును. న్యాయమయిన మాత్రము (8 లాహోరు 554) యిది మహామ్మదీయులకు కర్తించును యీ మాత్రములో మహామ్మదీయ శాస్త్రవిరుద్ధముగా ఏమియును లేదు. (1929 అలహాబాదు లా జర్నలు (460) ఈ సెక్షనుకు, యిన్‌సాల్వెంసీ చట్టములోవున్న సెక్షనులకంటె వ్యాప్తి తక్కువ యిన్‌సాల్వెంసీచట్టము ప్రకారము ఏ అన్యాక్రాంతమయినను, యిన్‌సాల్వెంసీ చర్యలు జరుగక పూర్వము రెండు సంవత్సరములలోగా అన్యాక్రాంతము జరిగినయెడల అవి రద్దుఅగుటకు వీలున్నది. కాని యీ సెక్షనులో బాకీదారుల బాకీలు యిచ్చుట మానివేయుటకు గాని, ఆలస్యముచేయుటకు గాని దురుద్దేశ్యము వుండవలెను (89 అలహాబాదు965 2 హోట్నా లా జర్నలు 101) యీ సందర్భములో బినామీ అన్యాక్రాంతములకు దురుద్దేశ్యపు అన్యాక్రాంతములకు వున్న భేదము తెలుసుకొనవలెను. బినామీ అన్యాక్రాంతములో అస్తి యింకొకరి పేరటవున్నను అసలు హక్కుదారుడు అన్యాక్రాంతముచేసిన వారిదే దాని ఫలమంతయును అన్యాక్రాంతము చేసినవారే అనుభవించుచుందురు. పేరు మాత్రము యింకొకని పేరులో వుండును.

కాని దురుద్దేశ్యముతో బాకీలు ఎగగొట్టవలయునని చేసే అన్యాక్రాంతములలో పేరు, పలితము కొన్నవారిదగును. అన్యాక్రాంతము చేసినవారికి ఏ విధనయిన హక్కు వుండదు. ఆ దురుద్దేశమునకు తప్ప మిగత సందర్భములన్నియందు సరిఅయిన అన్యాక్రాంతములకు వుండవలసిన లక్షణములు వుండును. బినామీ అన్యాక్రాంతములలో, కోర్టులో దావావేసి, ఆ అన్యాక్రాంతము బినామీ అని డిక్లరేషనుపొంది, ఆ కొన్నవాని వద్దనుంచి తిరిగి ఆస్తిని అసలువానికి వ్రాసియివ్వమని కోర్టువారు డిక్రీ యిచ్చెదరు.

ఈ సెక్షను స్థిరాస్తి అన్యాక్రాంతములకే కర్తించును. సమిష్టి కుటుంబఆస్తి పంపిణీచేసికొనుట (24 లా కిక్లి 180; 44 మద్రాసు లా జర్నలు 513); ఆస్తి దానముచేయుట (27 యండియను కేసెసు. 269, మహామ్మదీయ శాస్త్రము ప్రకారము ఆస్తిని 'హక్కుఫ్' గాచేయుటకు (1929 అలహాబాదు 277); ఒకడిక్రీ పేరుపెట్టుకొని, ఆడిక్రీ తీరుమానమునకుగాను లాలోచించగా, దగాచేయు నుద్దేశముతో చేయు అన్యాక్రాంతములు (82 కలకత్తా 283) లాలూచీగా పంచాయితీ దారులను నియమించి; వారితీర్పు ప్రకారం ఒక డిక్రీపొంది, ఆడిక్రీ తీరుమానమునకుగాను, బాకీదారులను దగాచేయు నుద్దేశముతో ఆస్తి అన్యాక్రాంతముచేయుట (1890 అలహాబాదు ఫిక్లి నోట్సు 15,) తనకు రావలసిన బాకీలు వసూలు కావనిగాని, ఎదో కారణముపెట్టి వదలివేయుట (27 యిండియన్ కేసెసు 269) మొదలయిన వన్నియును యీ మాత్రముక్రింద వచ్చును. యీ మాత్రము చరాస్తిని గురించి చెప్పకపోయినప్పటికిని, సై పద్ధతులమీదనే చరాస్తికిన్యాయమున్నూ హక్కులను కాపాడుమాత్రము గనుక అన్వయింపజేసిరారు. (80 మద్రాసు 6.)

మొత్తము	1 కోటి	
క్రైస్తవమతమునకు ఖర్చు పెట్టినది	7	,,
బర్మా పరిపాలనలో వచ్చెడినష్టము	45	,,
మారకమువలన కలిగిన నష్టము	82	,,
యుద్ధానంతరము రూపాయకు 2 షి. 11 పె॥ చొప్పున మారకమునకు ఒప్పుకొనగా ఇండియాలో రివున్న కాన్సులు హుండీలు అమ్ముటవలన ఇంగ్లండులో నున్న బంగారునాణెముల నిధి, కరెన్సీనోట్ల నిధులనుండి పోయిన సొమ్ము	85	,,
రైల్వేకు వడ్డీ గ్యారంటీచేయుదమువలన కచ్చెడి నష్టము	80	,,
సైనిక సంబంధమైన రైల్వేకువెచ్చింపబడినది	33	,,
	874 కోట్లు	

ఈ 874 కోట్లలోను అందలి వడ్డీ పోతున్న ఆయిన ఋణములో ఒకే మొదటిపద్దు 112 కోట్లకే నాటికి నెలకు 0-4-0 వడ్డీ చొప్పున చూచినప్పటికిన్నీ 1860 నుండి ఈరోజువరకు అసలు పాయిచాలు 1800 కోట్లు రూపాయలై నది. కనుక మనకున్న ఋణములు 1171.33 న్ను పద్దెనిమిదివందల కోట్లు రూపాయిల నుండి తీసివేస్తే ఇంగ్లండు మనకు ఎదురు 600 కోట్లు రూపాయలకుపైగా ఇయ్యవలసియుండును.



జ్వరమునుండి కాపాడు కొనుడు.

కర్నిక్ ఏగ్‌మిక్చర్

జ్వరము, మలేరియాజ్వరము మొదలగువాటికి ప్రాచీన ఔషధము. కేవలము 2, 8 మోతాదులలోనే జ్వరక్రిములను చంపి జ్వరము రానీక అటంకపరచును. సీసా 1-కి వెల అ. 12/- వి. పి. ఖర్చులతో డజను 1-కి రు. 8—2—0.

అన్ని దుకాణములలోను దొరకును.

చిన్న గ్రామములకు ఏజంట్లు కావలయును.


దరఖాస్తు పంపుకొనుడు:—

కర్నిక్ ఏగ్‌మిక్చర్ డిపో,

గిర్‌గామ్, బొంబాయి.

Madras Agents:—DADHA & Co.
Nellore Agents:—Pothuru Lakshmiah Chetty.

1935 ఫోర్డు V. 8 కారులు, ట్రక్కులు.



నవీన పద్ధతులతో అమర్చబడి, తక్కువ ఖర్చుతో ఘనగొప్ప ఫోర్డు V. 8. మోటారు కారులనుకొని లాభము పొందుడు.

నెల్లూరు ఏజెంట్లు:—ఎ. రామవయ్య అండ్ సన్స్,
ట్రంకు రోడ్డు, నెల్లూరు.

గ్రామములకు మంచినీటి బావులు.

ఇండియాలో ప్రభుత్వము గ్రామాభివృద్ధికై యొసగిన గ్రాంటునుండి 5 లక్షలు గ్రామముల లో మంచినీటి వసతులు చేయుటకొరకు ప్రత్యేకించుటకు మద్రాసు ప్రభుత్వమువారు నిశ్చయించిరి. నీటివసతులు కలుగ జేయబడిన గ్రామ ప్రజలకు, యీ సౌకర్యమంతయు ఇండియా ప్రభుత్వమువారి వలననియు, వారు గ్రామాభివృద్ధికొరకు ఒసంగిన గ్రాంటు ఫలితమనియు పైకు తెలియునట్లు ప్రచారములు సలుపవలెననియు నిర్ణయింపబడియున్నది. యీ గ్రాంటులవలన త్రవ్వబడు చెరువులు బావులు మొదలగు వాటికి పత్రికలో జూబిలీ మహోత్సవ జ్ఞాపకార్థము, జూబిలీ బావులు జూబిలీ చెరువులు అని పిలువబడును.

ఇండియా ప్రభుత్వమువారి వలనవలన యీ పనులు జరుగుచున్నవని అధికారులు ప్రచారంచేయాలని ప్రభుత్వమువారు వృత్తర్వు గావించిందులకు జస్టిసుపార్టీవారు కినియుచున్నారని తెలియుచున్నది. యీలాటి ప్రచారంచేయాలని వుత్తర్వులు లేకపోతే అమాయకపు గ్రామస్థులు కొందరు యిదంతా జస్టిసువారి వలననని తలవడానికి అవకాశం వుండేది. పాపం జస్టిసువారికి ఆ అదృష్టం కూడా లేకపోయింది

26 జిల్లాలకు 688 బావులు త్రవ్వింపబడును. 2 జిల్లాలకు 10 బావులకంటె తక్కువ యివ్వబడినవి. కొన్నిజిల్లాలకు 40 బావులకంటె హెచ్చుగా యివ్వబడినవి యీబావులను జిల్లాలవారిగా పంచిపెట్టడం సరియైన విచక్షణతో గావింపబడలేదని కన్పడుచున్నది. ఇదిగాక నీలగిరి, కోయంబత్తూరు, మధుర, కర్నూలు జిల్లాలలో 9 "ప్రొటెక్టెడు నీటివసతుల స్కీములకు" రు 58620 మంజూరు చేయబడినది.

గ్రామ పంచాయతీ బోర్డుల ప్రతినిధుల సభ.

ఇందుకూరుపేట గ్రామ పునర్నిర్మాణ కేంద్రములోని పంచాయతీ బోర్డు ప్రతినిధుల మహాసభ వేమవరపు రామదాసు పంతులు గారధ్యక్షతక్రింద 12 తేది ఇందుకూరుపేటలో జరిగెను అధ్యక్షులు తమ ఉపన్యాసమందు నాగరకత గల దేశములన్నిటిలో గ్రామములోను, పట్టణములలోను ప్రజా ప్రతినిధులు గల స్థానిక సంఘముల వలననే పరిపాలనము జరుపబడుచున్నదనియు పార్లమెంటువారి ఆజ్ఞప్రకారము జరుపబడుట లేదనియు, ఇండియాదేశము అభివృద్ధి నొందవలెనన్న రాజప్రతినిధి సంఘము వారికంటె స్థానిక సంఘములె ఎక్కువ పని చేయవలెననియు, గ్రామ పంచాయతీలు మున్నగు స్థానిక సంఘములకన్నిటికి హెచ్చుమంది కాంగ్రెసు వాదులనే ఎన్నుకొనవలెననియు, గ్రామములలోనుండు ఎయిడెడుస్కూల్సు, బోర్డు పాఠశాలలు మిషనరీల పాఠశాలలు పంచాయతీవారి అధికారమునకు లోబడి యుండవలెననియు, భూమిశిస్తులో కనీసము 2 అణాలైనను పంచాయతీలకు ప్రత్యేకించగలయూననియు, గ్రామములు జాతీయ శిక్షణకు తోడ్పడవలెనియు, జాతీయ సౌధమునకు పునాదులనియు, స్వరాజ్యమును కోరునట్టి భారతీయులందరును గ్రామ స్వపరిపాలనమునకు మిక్కిలి శ్రద్ధ బూనవలెననియు వుపోద్ఘాతించిరి.

ఆంధ్రరాష్ట్ర రైతు సంఘ సమావేశము.

జూలై 24 దీన బెజవాడలో జరుగును.

విశాఖ పట్టణమందు సమావేశమయిన ఆంధ్ర రాష్ట్ర రయితు సంఘసభ బెజవాడలో ఆంధ్ర గ్రంథాలయమందు యీనెల 28 తేది మధ్యాహ్నం 2 గంటలకు సమావేశమగును.

1. సంఘ నియమముల స్థిరపరచుట, 2. సంఘము రిజిష్టరు చేయుట, 3 ఋణగ్రస్తులయిన రయితుల రక్షణ విధాన మేర్పరచుట 4. రయితుల కనీసపు కోర్కెల నిర్ణయించుట, 5 హరిజనులయెడల రైతుల వైఖరి సూచించుట, 6. జమీందారి, యీనాందారి రైతుల పరిస్థితుల విచారించుట, మొదలగు విషయములను గురించి చర్చింపబడును గాన సభ్యులెల్లరు విచ్చేయ ప్రార్థితులు.

గోగినేని రంగనాయకులు.

టీ వలని అపాయము.

సర్. పి. సి. రేగారు.

సర్. పి. సి. రేగారు టీ పానీయము వలని అపాయము, అనర్థము గురించి యిట్లుల చెప్పుచున్నారు.

ఒక్క బెంగాలు యందు మాత్రమె 100-కి 96 పాళ్ళు తేయాకు యూరోపియనుల తోటల నుండియు 4 పాళ్లు మాత్రమే భారతీయులతోటలనుండియు వుత్పత్తియగుచున్నదనియు తెల్పుచున్నారు. టీ పానీయము అభ్యాసము చాలా పెరిగిపోవుచున్నది. బెంగాలు యందు 500 లక్షల జనసంఖ్యకలదు. సగటున పాలుకు మనిషికి 1 రు వేసుకొన్నను 10 సంవత్సరములలో 5000 లక్షల రూపాయిలు తేయాకు మూలాన ఎగిరిపోగలదు

తంజావూరు రాజకీయ మహాసభ.

19 తేది టి. యస్. అవనాశిలింగం అధ్యక్షక్రింద జరుగు నారిమన్ గారు సభాప్రారంభకులు బూలాభాయి దేశాయిగారు పతాకోత్సవము జరిపెదరు. వల్లభాయిపటేలుగారు పరిశ్రమల ప్రదర్శనమును, యం భక్తవత్సలంగారు ఖద్దరు పదర్శనమును తెరచెదరు.

పెన్సిల్ వేనియాలో నీగ్రోలకు సమానత్వం

అమెరికా దేశమందు పెన్సిల్ వేనియాలో 4,50,000 నీగ్రోలు కలరు. ఇంతకు పూర్వము వీరు అతి అవమానకరముగ తెల్లవారిచే చూడబడుచుండిరి. ఇటీవల నీగ్రోలకుగల యిబ్బందులు తొలగింపబడినవనియు, తెల్లవారితో సరి సమానముగా వర్తించుటకు అడ్డములు తొలగింపబడెననియు తెలియుచున్నది. తెల్లవారితో సమానముగ రైళ్లయందును, బస్సులయందును ప్రయాణముచేయుట నాటకశాలలు, కాఫీ హోటళ్లయందు కూర్చొనుట మొదలగు వాటియందు నీగ్రోలు సమానహక్కు అనుభవించగలరు. అమెరికా దేశమందు నీగ్రోలమెద ద్వేషభావము మెండుగ గలదు. నీగ్రోలు చాల అవమానకరముగ చూడబడుచున్నారు. పెన్సిల్ వేనియా రాష్ట్రము చూపిన మార్గమును, అమెరికాదేశం ఆ దర్శప్రాయంగా గైకొని నీగ్రోలకు కల యిబ్బందులను తొలగించి, సమాన భాతృత్వమునుచూపి, తన నాగరికతకు గల కళంకమును తొలగించుకొన వలసియున్నది.



నమ్మకమైన నగల వర్తకులు

గుండాల వెంకటసుబ్బారెడ్డిగారు,

చిన్నబజారు, నెల్లూరు.

బంగారు వెండినగలు విక్రయమునకు సిద్ధముగ నున్నవి. కోరిన ఆర్డరు ప్రకారం తయారుచేసి యివ్వబడును. విలువగల రవలములతో నగలు తయారు చేసియివ్వబడును.







గౌసియాధాతుపుష్టిమాత్రలు

బలకర్త ఔషధములలో మిక్కిలి శ్రేష్టమైనది. అమోఘ వీర్యములగు మూలికలచేతను, లోహములచేతను ప్రశస్తములైన ఓషధికలచేతను తయారు చేయబడిన ఔషధరాజము. ఇయ్యది రక్తమును వృద్ధిపరచి నరములకు పటుత్వమునిచ్చును. రతియందు శీఘ్రస్ఖలనమును మాన్పును. పలుచబడిన ఇంద్రియమును గట్టిపరచుటలో దీనికి సాటియైనది మరియొకటిలేదు. ధాతుపుష్టి కలిగించును. దీనిని సేవించిన పురుషులకు ఆనందమును స్త్రీలకు ప్రీతియును కలుగును. వీర్యస్తంభనమునుకోరు పురుషులు ఉదయము సాయంత్రము భోజనమునకు ముందు ఒక్కొక్క మాత్రను సేవించిన యెడల చెప్పినంతపని చేయును. 6 మాత్రలుగల సీసా 1—4—0.

సయ్యద్ గౌస్ మొహియ్యుద్దీన్ ఖాదర్,

యూనానీ మెడికల్ హాలు, నెల్లూరు.

నేషనల్ ఇండియన్ లైఫ్ యిన్సూరెన్సు కంపెనీ, (లిమిటెడ్)

ఈ కంపెనీవారి "ఆటోమాటిక్ ప్రొటెక్షన్" సిస్టము వలన లాప్సైపోబడిన అనేక పాలసీలవలన లాభమును భీమాచేసిన పార్టీగాని లేక అతని కుటుంబమువారుగాని పొందియున్నారు.

లాప్సుఅయిన పాలసీలలో 1934 లో చెల్లించిన మరణ క్లెయిములు

(ఆటోమాటిక్ పద్ధతివలన రక్షించబడినవి)

పాలసి నెంబరు.	భీమాచేయబడిన పార్టీ.	అడ్రసు	మరణించిన తేదీ.	ప్రీమియము చెల్లించని తేదీ.
16932 W	సీతారామ గేన్ ఆరల్ కెర్	పోస్టుమేన్ పోస్టాఫీసు, మాపరగోవా	22-4-31	30-8-30.
4897	టి. ఎ. అర్జునరాజ్	రాజపాలయం రామ్నాడు జిల్లా	23-1-33	18-7-29.
10555M.E.	యం. ఎ. డుక్ టాక్ కట్	టీచరు, కొత్త ఇంగ్లీషుబడి అగ్రాజిల్లా రత్నగిరి.	18-9-33	15-8-31
624 M.E.	వి. సమాచార్	దేవాంగపేట ఆయిల్ మిల్లు కోయంబత్తూరు	29-1-34	14-1-31
5632 W.L.	యి.రావుజీమోడి	లాక్ బిల్డింగు, గోవాలయాటాంకు, బొంబే నెం. 1.	14-8-34	14-1-32

1011 సుల్తానుబజారు, హైదరాబాదు.

టి. వి. రాఘవయ్య, సెక్రెటరి.

మద్రాసు రాజధాని (స్వదేశీ సంస్థానములుచేరి)

334, తంబుశెట్టివీధి, పోస్టుబాక్సు నెం 150, మద్రాసు.

బండెలదొడ్డి పీజులు.

తిరుగా హెచ్చించారు.

బండెలదొడ్డి పీజులు ఈ మధ్య ఎక్కించారు. అసలే రైతులు తుంగిపాయ్యేదిశ్లో యీ లాటి కొలిచుని బరువులు మరింత రైతు దారిద్రానికి దోహదులు. రైతు సంఘంవారు వీటినిగూర్చి గూడ ఆందోళనచేస్తే బాగని నా తలంపు.

	పాతరేట్లు	కొత్తరేట్లు
ఆవు ...	0—4—0	0— 6—0
బ్లైలు ...	0—8—0	0—12—0
దూడ ...	0—2—0	0— 3—0
మేక గొర్రె ...	0—1—0	0— 2—6
గుర్రం ...	0—4—0	0— 6—0
పంది ...	1—0—0	1— 8—0
ఏనుగ ...	1—0—0	1—8—0

ఏనుగల సంగతెట్లున్నను తక్కినవాటినిగూర్చి రేట్లు తగ్గించడం అవసరం.

—ఒక రైతు

తపాలారేట్ల తగ్గింపుకోరుట.

దక్షిణ ఇండియా పబ్లిమన్ల అండ్ బుక్సెల్లర్ల సంఘమువారు 14 తేదిన మద్రాసులో సమావేశమై తపాలారేట్లను తగ్గించవలసినదిగా పోస్టు ఫెలిగ్రాఫ్ శాఖాధికారికి విన్నవించిరి.

మదనామృతము.

సమస్త శుక్రదోషములు నివారించి మంచిబలమును, ఉత్సాహమును, వీర్యవృద్ధిని కల్గించును.
దర్శీసుల రు. 1—4—0 మాత్రం. 2 దర్శీసులు చాలును.
బ్రాహ్మీ అమలక తైలము:—మానసిక, శరీర వ్యాధుల నశింపజేసి నేత్రములకు మిక్కిలి హితమును, బుద్ధికి చురుకుదనమును ప్రసాదించును.
4 ఔన్సుల సీసా రు. 0—12—0 మాత్రం. కేటలాగు ఉచితము.
ప్రజామిత్ర ఆయుర్వేద ఫార్మసీ,
చందలూరు, దుగ్గిరాలపోస్టు, గుంటూరు

ఉచితచికిత్స

స్త్రీ వ్యాధులకు—గనేరియాను

స్త్రీ వ్యాధులు, సుఖవ్యాధులు, వానివలన కలిగిన కీళ్ళనొప్పులు, కండమూలాదులకు పదిసంవత్సరములకు అనుభవము పై చికిత్స వ్యాధి ఎంత తీవ్రమున్నను సరే.

పంతంగి సుబ్రహ్మణ్యశర్మ,
అత్తలూరు పెల్లూరు.

ఇంద్రియసంజీవినీవటి

స్త్రీ వాంఛ లేనివారికి, యౌవనముపోయిన వారికి, శుక్లనష్టము మొదలగు వ్యాధులచే వీర్యము పల్చనైనవారికి, స్త్రీల, రుతువ్యాధులకు వర ప్రసాదము కంటిది. పథ్యములేదు అద్భుతమైన గుణమునిచ్చును.
50 మాత్రల సీసా 1 కి రు 1—8—0.

గ్రహణీ మాత్రలు

రక్త, కీళ్ళ, అతిసార, కాలజ్వర కలరా మొదలగు సకల రోగ నివారణలకు అమోఘముగా పనిచేయును. ఒక మాత్రకే గుణము కనుపించును.
25 మాత్రల సీసా 1 కి రు 0—6—0.
క్యాటలాగు ఉచితము—వీకెంట్లు కావలెను.
సత్తి వెంకటరెడ్డి,
ఇంద్రియ సంజీవి డిపో, యేలేటిపాడు,
వెనుగొండపోస్టు, పశ్చిమ గోదావరిజిల్లా



డాంగ్రేగారి బాలామృతము

బలహీనమైనబిడ్డలకు పుష్టియున్ను, బలమున్ను, ఆరోగ్యము, నిచ్చును. అన్నిస్థలములందు దొరకును.

ప్రాప్తియిటరు:—
కె. టి. డాంగర్ అండ్, కో,
గిద్గాం-బొంబాయి.

తే 6-11-35 ది తప్పక ప్రదర్శింపబడును బుధవారము



ది న్యూటాకీ పిక్చర్ ప్యాలస్, నెల్లూరు.

మద్దులపాలెము క్రొత్త హాలులో

స్టార్ ఫిలిం కార్పొరేషన్ వారిచే సినిమెత్తినట్లు గర్జించి నీటికి లంఘించు సింహరాజములు, గుండెలవియించు కొండచిలువలు, భీకరముగా బొబ్బరించు బెబ్బులులతో తాయారుకాబడిన

తెలుగు టాకి

సత్యహరిశ్చంద్ర

తెల్లని తెరపై ప్రదర్శింపబడును.

నటీనటకులా!

అద్దంకి శ్రీరామమూర్తి	పసుపులేటి కన్నాంబ
బగదర్ నాయుడు	ఆకుల వరసింహారావు
మస్టర్ కుటు బళా స్త్రీ	పులిపాటి వెంకటేశ్వర్లు
కాసిచెంచు సుబ్రహ్మణ్యా	మాస్టర్ భీమారావు
నెల్లూరు నాగరాజారావు	పెండ్యాల సుందరమ్మ

యింకను అనేకమంది నటనలుగలరు.
తెరువును బోగొట్టుకొనకుడు
తేదికై ఎదురుచూడుడు!

టి. బాబురావు, మేనేజరు. యస్. అహమ్మద్ ఖాన్, ప్రొప్రయిటరు.

Printer, Publisher. and Editor-N. Venkatrama Naidu – ZaminRyot Press, Gandhi Chowk, Nellore.